ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్

20

గురువారం 31 ఆగస్టు 2017

7

పారిశ్రామికాభివృద్ధికి కృషి



- నిజామాబాద్‌లో ఐటీ టవర్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం
- ఐటీ రంగ అభివృద్ధికి రూ. 25కోట్ల కేటాయింపు
- ఎంపీ కల్వకుంట్ల కవిత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

2లో

సీపీఎస్‌పై పోరుబాట




- కాంట్రిబ్యూటరీ పింఛన్‌ను నిరసిస్తూ ఉద్యమం
- రేపు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సామూహిక సెలవు
- జిల్లాలో సెలవులో ఉండనున్న 7వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు

కాంట్రిబ్యూటరీ పింఛన్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చేపడుతున్న ఆందోళన పోరుబాట పట్టింది. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులకు సిద్ధమయ్యారు. పాత పింఛన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహనిర్మాణం, వైద్యఖర్చులు, పిల్లల చదువులకు ఇతర అవసరాల కోసం పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండింతల డబ్బు తీసుకునే అవకాశం ఉండేది. ఈ విధానం వల్ల ప్రభుత్వాలపై భారం పడటంతో పాత పింఛన్ విధానాన్ని రద్దు చేసి సీపీఎస్ విధానాన్ని 2004సెప్టెంబర్ 1నుంచి అమల్లోకి తెచ్చారు. సీపీఎస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల్లో అభద్రత భావం నెలకొంది. సెప్టెంబర్ 1న జిల్లాలో సుమారు 7వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవులో ఉండనున్నారు.



మేడపై మేడ.. అనుమతులు ఏవీ?



- నిజామాబాద్ నగరంలో అక్రమ కట్టడాల జోరు
- అడ్డగోలుగా నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు

నగరంలో అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. మేడపై ఎన్ని మేడలుకట్టినా వారికి అనుమతులతో పనిలేకుండా పోయింది. ఇష్టారీతిన అక్రమ కట్టాడాలు కడుతూనే ఉన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండడంతో చెలరేగిపోతున్నారు. దీంతో అధికారులు కనీసం వారిని అడిగే ధైర్యం చేయలేకపోతున్నారు. నాలాలను ఆక్రమించి చేస్తున్న నిర్మాణాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. లే అవుట్‌లకు భిన్నంగా భారీ సముదాయాలు నిర్మిస్తున్నా.. అనుమతులు లేకుండా పెంట్‌హౌజ్‌లు కడుతున్నా.. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. చిన్న ఇళ్లపై చర్యలు చేపట్టే అధికారులు పెద్దవారి ఇళ్లవైపు మాత్రం కన్నెత్తి చూడటం లేదు.

7లో

3

17న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాక



- నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో భారీ బహిరంగ సభ
- తెలంగాణ విమోచనాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్
- వివరాలు వెల్లడించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లెగంగారెడ్డి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వయ్యారిభామ కలుపు మొక్క నివారణకు చర్యలు

డాక్టర్ టీ.ప్రభాకర్‌రెడ్డి,
వరి,చెరకు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త, రుద్రూరు



వయ్యారిభామ (పార్థినీయం) అనేది హానికరమైన కలుపు మొక్కని, దీనిని క్యారెట్‌గడ్డి, పిచ్చిమాచిపత్రి, యాచర్ల కంప, కాంగ్రెస్ గడ్డి, బ్రూమ్ బుష్, స్టార్‌వీడ్, చాటక్ చందిని, ఫండ్రిపులి వంటి పేర్లతో పిలుస్తారని రుద్రూరు వరి, చెరకు పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టీ.ప్రభాకరరెడ్డి తెలిపారు. బంజరు భూములు, రోడ్లు, రైల్వేట్రాక్‌ల పక్కన, కాలువ గట్లు, పొలం గట్లు, సేద్యం చేయని పొలాలు, పాడుపడిన ప్రదేశాల్లో విస్తారంగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ, ఇందుకు సంబంధించిన పలు విషయాలను వివరించారు.

ఆంధ్రజ్యోతి: వయ్యారిభామ కలుపుమొక్క అనగా ఏమిటి? ఇది ఏయే ప్రదేశాల్లో వృద్ధిచెందుతుంది.

శాస్త్రవేత్త: వయ్యారిభామ (పార్థినీయం) అనేది ఒక హానికరమైన కలుపు మొక్క. దీనిని క్యారెట్ గడ్డి, పిచ్చిమాచిపత్రి, యాచర్ల కంప, కాంగ్రెస్ గడ్డి, బ్రూమ్ బుష్, స్టార్‌వీడ్, చాటక్ చందిని, ఫండ్రిపులి వంటి పేర్లతో పిలుస్తారు. ఇది బంజరు భూముల్లో, రోడ్లు, రైల్వేట్రాక్‌ల పక్కన, కాలువ గట్లు, పొలం గట్లు, సేద్యం చేయని పొలాలు, పాడుపడిన ప్రదేశాల్లో విస్తారంగా పెరుగుతుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే నాలుగు వారాల్లో ఎదిగి పుష్పించే దశకు చేరుకుంటుంది. సుమారు 90 నుంచి 150 సెంటిమీటర్ల ఎత్తువరకు పెరుగుతుంది. ఒక్కో పార్థినీయం మొక్క దాదాపు 50వేల నుంచి 80వేల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. అధిక విత్తనోత్పత్తి, సమర్థమైన విత్తనవ్యాప్తి, కొన్ని రకాలైన రసాయనాలుండటంతో జంతులు తినలేకపోవడం, అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకోవడంతో ఇది త్వరగా విస్తరిస్తుంది. వయ్యారిభామ త్వరగా అన్ని పంటల్లో విస్తరించడంతోపాటు పంట దిగుబడులను తగ్గిస్తుంది. మానవులు, జంతువులకు హాని కలిగిస్తుంది.

ఆంధ్రజ్యోతి: వయ్యారిభామ కలుపు మొక్కలతో పంటలకు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయి?

శాస్త్రవేత్త: వయ్యారిభామ కలుపు మొక్కల కారణంగా పంటలో 40 శాతం, పశుగ్రాస పంటల్లో 90 శాతం దిగుబడిని తగ్గిస్తుంది. దీని వేర్ల నుంచి స్రవించబడిన కొన్ని రసాయనం పైరు మొక్కలను పెరగనివ్వదు. ఇది ఉత్పత్తి చేసే పుప్పొడి, టమాట, వంగ, మిరప, మొక్కజొన్న పూతపై పడినప్పుడు వాటిలో ఫలోత్పత్తి నిరోధించబడుతుంది. వేరుశనగ, పొద్దుతిరుగుడు, పత్తిపంటలో తెగుళ్లకు కారణమైన వైరస్ (టొబాకో స్ట్రీక్ వైరస్) ఆశ్రయమిచ్చి పంటను దెబ్బతిస్తుంది.

ఆంధ్రజ్యోతి: వయ్యారిభామ మొక్కల కారణంగా మానవాళికి ఎలాంటి హాని కలుగుతుంది?

శాస్త్రవేత్త: వయ్యారిభామ కలుపు మొక్కల కారణంగా మానవులకు చర్మవ్యాధులు, ఉబ్బసం, శ్వాససంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదముంది. వాటి ఆకులు చర్మానికి తగిలితే తామరవంటి వ్యాధులు వస్తాయి. పుష్పాల పుప్పొడిని పీలిస్తే జలుబు, కళ్లు ఎర్రబడటం, కనురెప్పలు వాయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఆంధ్రజ్యోతి: వయ్యారిభామ కలుపుమొక్కల కారణంగా జంతువులకు కలిగే హాని ఏమిటి?

శాస్త్రవేత్త: వయ్యారిభామ కలుపు మొక్కల కారణంగా జంతువుల ఆరోగ్యంపై సైతం తీవ్ర ప్రభావం ఉంటుంది. పశువుల్లో వెంట్రుకలు రాలిపోవడం, హైపర్ టెన్షన్‌కు గురికావడం జరుగుతుంది. చుట్టుపక్కల వయ్యారిభామ మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవడం మంచిది.

ఆంధ్రజ్యోతి: వయ్యారిభామ కలుపు మొక్కల నివారణ ఎలా సాధ్యం?

శాస్త్రవేత్త: వయ్యారిభామ కలుపు మొక్కలను తొలగించాలి. పంట మార్పిడి విధానాన్ని పాటించాలి. బంతితో పంట మార్పిడి చేస్తే తర్వాత వేసే పైరులో వయ్యారిభామ కలుపు మొక్క ఉత్పత్తి తక్కువగా ఉంటుంది.

- రుద్రూరు

సీపీఎస్‌పై పోరుబాట

● కాంట్రిబ్యూటరీ పింఛన్‌ను నిరసిస్తూ ఉద్యమం ● సెప్టెంబరు 1న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సామూహిక సెలవు



బోధన్‌లో సామూహిక సెలవు వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బోధన్/నిజామాబాద్ అర్బన్: కాంట్రిబ్యూటరీ పింఛన్‌ను రద్దుచేసి, పాత పింఛన్ విధానాన్నే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చేపడుతున్న ఆందోళన పోరుబాట పట్టింది. గత కొన్నేళ్లుగా సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దుచేయాలని ఉపాధ్యాయులు గళాన్ని విప్పుతూ వచ్చారు. కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నామని, పాత పింఛన్ విధానాన్నే అమలు చేసి, తమ కుటుంబాలను ఆదుకోవాలని సీపీఎస్ బాధితులు ఆందోళన చేపడుతూ వచ్చారు. ఇందులో భాగంగానే సెప్టెంబరు ఒకటో తేదీన సామూహిక సెలవులకు సిద్ధమయ్యారు. ఉపాధ్యాయులు సామూహిక సెలవులకు పిలుపునీయగా, అన్ని ఉద్యోగ సంఘాలు, వివిధ శాఖల ఉద్యోగులు వీరికి బాసటగా నిలిచారు. సెప్టెంబరు ఒకటో తేదీన జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సామూహిక సెలవు సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ కొనసాగనుంది. సీపీఎస్ పింఛన్ విధానంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పింఛన్‌ను పొందే అవకాశం లేకపోవడంతో ఈ విధానాన్ని అన్ని సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. సీపీఎస్ విధానంలో ఉద్యోగుల నెల జీతం నుంచి ప్రతీ నెల పది శాతం కోత విధించి, మరల అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఇలా జమ చేసిన మొత్తం సొమ్ములో 60 శాతం ఉద్యోగ విరమణ అనంతరం చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ఎల్ఐసీ వంటి బీమా కంపెనీల్లో జమ చేసి, ఉద్యోగ విరమణ అనంతరం వాటిని పింఛన్ల రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తారు. ఈ విధానంలో కోత విధించిన పది శాతం డబ్బులు తమ ఖాతాలో జమవుతున్నాయా? లేదా? అన్న విషయంపై ఉద్యోగుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. సీపీఎస్ విధానం పట్ల ఉద్యోగుల్లో అనేక అనుమానాలు సైతం ఉన్నాయి. పాత పింఛన్ విధానం ప్రకారం ఉద్యోగి పదవీ విరమణ చేసిన రోజు వేతనాన్ని పరిగణనలోకి తీసుకుని జీవితాంతం పింఛన్ చెల్లిస్తారు. పింఛన్‌దారులు మరణిస్తే, అతనిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు పింఛన్ అవకాశం వస్తుంది. సీపీఎస్ విధానంలో పింఛన్ రాకపోగా, కుటుంబసభ్యులకు ఎలాంటి లబ్ధి చేకూరదు. పాత పింఛన్ విధానంలో ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగికి పది లక్షలపైనే గ్రాట్యుటీ తప్పనిసరిగా అందుతుంది. సీపీఎస్ విధానంలో ఎలాంటి గ్రాట్యుటీ అందే అవకాశం లేదు. పాత పింఛన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహ నిర్మాణం, వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, ఇతర అవసరాల కోసం పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండొంతుల డబ్బు తీసుకునే అవకాశముంది. ఈ విధానం కారణంగా ప్రభుత్వాలపై భారం పడటంతో పాత పింఛన్ విధానాన్ని రద్దు చేసి సీపీఎస్ విధానాన్ని 2004 సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చారు. సీపీఎస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల్లో అభద్రతా భావం నెలకొంది. జిల్లాలో మూడువేలమంది ఉపాధ్యాయులు, మూడువేల వరకు ఇతర ఉద్యోగులు సెలవులో ఉండనున్నట్లు తెలుస్తుంది. ఉపాధ్యాయులు హెచ్‌ఎలకు బుధవారమే సెలవు దరఖాస్తులు జిల్లావ్యాప్తంగా ఇచ్చారు. హెచ్‌ఎంలు డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలకు సెలవు దరఖాస్తులు ఇచ్చినట్లు సమాచారం ఇతర శాఖల ఉద్యోగులు అధికారులకు సెలవు దరఖాస్తులు సమర్పించినట్లు సమాచారం.

శ్రమ దోపిడీ..



సీపీఎస్ విధానంతో ఉద్యోగి శ్రమదోపిడీకి గురవుతున్నాడు. ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దుచేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పదవీ విరమణ తర్వాత ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతుంది. పింఛన్ అందే పరిస్థితి లేకపోవడంతో ఉద్యోగుల్లో అభద్రతా భావం నెలకొంది.

- ఎంబెల్లి శంకర్, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు, బోధన్

రద్దు చేసేవరకు ఉద్యమం



సీపీఎస్ విధానంతో భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రత లేకుండా పోతుంది. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం. ప్రభుత్వాలు వెంటనే స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలుపర్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఈ విషయంపై పట్టనట్లు వ్యవహరించడం సరికాదు.

- కే.శ్రీనివాస్, తపస్ జిల్లానాయకుడు, బోధన్

రద్దుచేయాలి..



సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విధానంతో ఉపాధ్యాయ, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోనున్నారు. ప్రభుత్వాలు స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి. ఈ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు ఒకటో తేదీన సామూహిక సెలవు దినంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తలపెట్టడం జరిగింది.

-భానుప్రకాష్, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వం దిగిరావాలి



సీపీఎస్ పెన్షన్ విధానం కారణంగా ఉద్యోగి నష్టపోతాడు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగి పొందే మొత్తాన్ని తగ్గించే అధికారం ప్రభుత్వానికి లేదు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆందోళనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. సెప్టెంబరు ఒకటో తేదీన నిరసనతో ప్రభుత్వం దిగిరావాలి.

- వెనిగళ్ల సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ఆధ్యాత్మికం

నాళేశ్వర్‌లో పెద్దరాజరాజేశ్వరస్వామి.. వేములవాడలో చిన్నరాజరాజేశ్వరస్వామి



నవీపేట మండలంలోని నాళేశ్వర్‌లోని చారిత్రక దేవాలయంలో కొలువైన రాజరాజేశ్వరస్వామిని భక్తితో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ ఆలయం 11వ శతాబ్దంలో వెలసిందని పూర్వీకులు పేర్కొంటున్నారు. నాళేశ్వర్‌లో పెద్ద రాజరాజేశ్వరస్వామి, వేములవాడలో చిన్నరాజరాజేశ్వరస్వామి ఆలయాలు ఒకేసారి వెలిశాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. ప్రతీ సంవత్సరం శివరాత్రి రోజున జరిగే జాతరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలతోపాటు పొరుగునున్న మహారాష్ట్ర నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు. శివరాత్రి రోజున రాజరాజేశ్వరస్వామికి కోడెదూడలను కట్టి మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడి ప్రత్యేకత. నాళేశ్వర్ గోదావరి సమీపంలో కొలువైన రాజరాజేశ్వరస్వామికి నిత్యపూజలతోపాటు ప్రతీ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటున్నారు. నాళేశ్వర్‌లో సుమారు ఐదువేల వరకు జనాభా ఉండగా, వీరిలో సుమారు ఐదొందలమందికి పైగా రాజేశ్వర్ పేరుండటం విశేషం.

- నవీపేట

లీడర్ వాయిస్

ఓపీఎస్ విధానాన్ని అమలుచేయాలి..

● నూత్‌పల్లి వినోద్‌కుమార్, తపస్ నాయకుడు, రుద్రూరు



కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా సాగుతున్న ఉపాధ్యాయుల ఏకీకృత సమస్యను పరిష్కరించిన విధంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలుచేయాలి. ఉద్యోగులకు రిటైర్ అయిన తరువాత భద్రత లేక చాలా ఆందోళనలో ఉన్నారు. పింఛన్ ఉందన్న ధీమా ఉంటేనే ప్రభుత్వ ఉద్యోగి ప్రశాంతంగా పనిచేయగలడు. తెలంగాణ సాధనలో ప్రత్యక్ష భాగస్వామ్యంగా పాల్గొన్నది ఉద్యోగ, ఉపాధ్యాయులే అయినందున పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలి. 2013లో రావాల్సిన పీఆర్సీ ఆలస్యంగా వచ్చింది. ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉన్నందున ఈ సంవత్సరం పీఆర్సీ కమిటీ వేసి 2018 నుంచి పీఆర్సీ అమలయ్యేలా చూడాలి. త్వరలో డీఎస్సీ వేసి పోస్టులు భర్తీ చేసి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి.

- రుద్రూరు

17న జిల్లాకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్

- 'విమోచన' సభలో ప్రసంగం
- 5న రానున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి

ఆర్మూర్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న కేంద్ర హోంశాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిజామాబాద్ కు వస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ ప్రకటించింది. బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి ఆర్మూర్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్న డిమాండ్‌తో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పాల్గొంటారని గంగారెడ్డి తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబు కబంధ హస్తాల నుంచి అప్పటి హోంమంత్రి వల్లభ్ భాయ్ పటేల్ తెలంగాణకు విముక్తి కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఈసారి అదే రోజున కేసీఆర్ కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించేందుకు రాజ్‌నాథ్ నాంది పలుకుతారన్నారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తానని ప్రకటించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూడేళ్ల గడిచినా దానిపై పెదవి విప్పడం లేదని గంగారెడ్డి విమర్శించారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం, మజ్లిస్ పార్టీ మెప్పు పొందేందుకు కేసీఆర్ మౌనం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుతో తెలంగాణ కోసం పోరాడి అమరులైన వారి ఆత్మలు ఘోషిస్తున్నాయని గంగారెడ్డి వ్యాఖ్యానించారు. 5వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ రానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో కవి దాశరథి జైలు గదిని లక్ష్మణ్ సందర్శించి 'నా కోటి రతనాల వీణ' కావ్యానికి నివాళులర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా పెర్కిట్ నుంచి జిల్లా వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. గణేష్ ఉత్సవాల విషయంలో భక్తులపై పోలీసులు అనేక ఆంక్షలు విధిస్తున్నారని, విద్యుత్తు సిబ్బంది మైక్‌లను ఎత్తు కెళుతున్నారని విమర్శించారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసిన కాంగ్రెస్ కనుమరుగైందని, త్వరలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి వస్తుందని గంగారెడ్డి హెచ్చరించారు. నూతుల శ్రీనివాస్‌రెడ్డి, ద్యాగ ఉదయ్, అలూర్ భూమేశ్వర్, పూజ నరేందర్, నచ్చు రాజన్న, అమ్దాపూర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ గవర్నింగ్ బాడీలో సహాయ ఆచార్యులు



అధ్యాపకులకు ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ ప్రొఫెసర్ సాంబయ్య

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం గవర్నింగ్ బాడీలో పలువురు సహాయ ఆచార్యులకు స్థానం కల్పిస్తూ బుధవారం వర్సిటీ వీసీ ప్రొఫెసర సాంబయ్య ఉత్తర్వులు అందించారు. ఇది విప్లవాత్మకమైన చర్య అని అసిస్టెంట్ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, డాక్టర్ సాయిలు, డాక్టర్ జమీల్, డాక్టర్ రాజారాం, డాక్టర్ రాంబాబు, ఆంజనేయులు, సత్యనారాయణ, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా వర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆర్థిక శాస్త్ర విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ ఏ పున్నయ్య నియమితులయ్యారు.

ఆ అడ్మిషన్లు చెల్లవు: అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి

ఓయూసెట్, లాసెట్, ఐసెట్, ఎడ్‌సెట్ ద్వారా వచ్చే అభ్యర్థులు మాత్రమే అర్హులని వర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. వర్సిటీ కోర్సులకు ఇతరత్రా ఇచ్చే అడ్మిషన్లు చెల్లవని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం బందోబస్తుకు జిల్లా పోలీసులు

ఖిల్లా: హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనోత్సవం, బక్రీద్ పండుగల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లలో పాలుపంచుకునేందుకు బుధవారం జిల్లా పోలీసు తరలి వెళ్లారు. వీరిలో నగరానికి చెందిన ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్, ఎస్సైలు, ఇతర సిబ్బంది ఉన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో వారం రోజుల పాటు ప్రజలకు ట్రాఫిక్ తిప్పలు తప్పేట్లు లేదు. ఇప్పటికే నగర పోలీస్ కమిషరేట్‌ను సిబ్బంది కొరత వేధిస్తోంది. ఒక చోట విధులు నిర్వహిస్తే మరో చోట సిబ్బంది లేక ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. కమిషనరేట్‌గా మారినా కొత్తగా నియమకాలు నియామకాలు జరగలేదు. అసలే అదనపు పనిభారంతో సతమతమవుతున్న యంత్రాంగం, తాజాగా నిమజ్జనోత్సవానికి పలువురు తరలివెళ్లడంతో ఉన్నవారు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. పైగా అదే రోజుల్లో నిజామాబాద్ నగరంలో సైతం గణేష్ నిమజ్జనాలు జరుగనుండటంతో అధికారులపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంది.

ఖానాపూర్ రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

- నెల్లూరుకు చెందిన ఐదుగురు కూలీలకు గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం



కాలిన గాయాలకు చికిత్స పొందుతున్న కార్మికుడు

నిజామాబాద్ రూరల్: ఖానాపూర్ పంచాయతీ పరిధిలోని అయ్యప్ప గ్యాలాక్సీ రైస్ మిల్లులో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు కూలీలకు మంటలు అంటుకుని గాయపడ్డారు. మిల్లులోని ఊకను తీసుకెళ్లడానికి ఒప్పందం కుదుర్చుకున్న నెల్లూరుకు చెందిన కాంట్రాక్టర్ ప్రభాకర్‌రావు.. ఇందుకోసం నెల్లూరు నుంచి కార్మికులను తీసుకొచ్చాడు. ఊక లోపలి భా గం పూర్తిగా చల్లారకుండానే ఊకను బయటకు తరలించేందుకు యత్నిస్తున్న సమయంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో గాయపడ్డ సున్నయ్య, కొండయ్య, పించయ్య, వెంకయ్య, మునయ్యలను జి ల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకయ్య, మునయ్యల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

నవీపేటలో ట్రాలీ ఆటో దొంగ అరెస్టు

నవీపేట: మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ట్రాలీ ఆటో దొంగతనానికి యత్నిస్తుండగా లక్ష్మీనారాయణ అలియాస్ నరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై రవీందర్‌నాయక్ తెలిపారు. నిజామాబాద్‌లోని నాగారం ప్రాంతానికి చెందిన లక్ష్మీనారాయణ నవీపేటలో ప్రధాన రహదారి పక్కన నిలిపి ఉంచిన ట్రాలీ ఆటోను చోరీకి యత్నిస్తుండగా గుర్తించి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ట్రాలీ ఆటో యాజమని పలరం అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.


ఆహ్వాన పత్రికలో పేర్లు లేవని ప్రజాప్రతినిధుల లొల్లి



పరిశోధనా కేంద్రం అధిపతిని నిలదీస్తున్న రుద్రూరు ప్రజాప్రతినిధులు

రుద్రూరు: మండల కేంద్రంలోని ఆహారశాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రికలో తమ పేర్లు ఎందుకు ప్రచురించలేదంటూ రుద్రూరు ప్రజాప్రతినిధులు బుధవారం వరిచెరకు పరిశోధన కేంద్రం అధిపతి శ్రీనివాస్‌ను నిలదీశారు. దీనిపై ఆయన రెవెన్యూ పరిధిలో ఉన్న గ్రామాలకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. దీంతో రుద్రూరు పేరు మీద ఉన్న కళాశాలపై రుద్రూరుకే హక్కు ఉంటుందంటూ ప్రజాప్రతినిధులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఆయన ఈ సమస్యను కలెక్టర్ రవీందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,072.60	90.31	34.401	38,864	50
నిజాంసాగర్	1,405.00	1,386.50	17.802	2.797	2,316	424

చికిత్స పొందుతూ గుర్తుతెలియని మహిళ మృతి



బాల్కొండ: మండల కేంద్రంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఓ గుర్తుతెలియని మహిళ (45) మృతి చెందింది. ఆ మహిళ కొంత కాలంగా ముప్కాల్ గాంధీ ప్రాంతంలో తిరుగుతూ ఉండేదని, సోమవారం ఆమె తీవ్ర అస్వస్థతకు గురై పడిపోవడంతో స్థానికులు 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారని ముప్కాల్ ఎస్సై విజయ్ నారాయణ తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె బుధవారం మృతి చెందిందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి ర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆమె సంబంధీకులు ఎవరైనా ఉంటే ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,400
వెండి	10 గ్రాములకు	రూ. 430

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్	జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్	వివేకం - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్	నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్	ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి	ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి	అర్జున్‌రెడ్డి - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్ 1 - వీఐపీ-2 - 10.50, 7.35, 10.35
ఆనందో బ్రహ్మ - 1.30. అర్జున్‌రెడ్డి - 4.00
స్క్రీన్ 2 - అర్జున్‌రెడ్డి - 10.20 వివేకం - 04.40
జయ జానకి నాయక - 1.40, 7.40
ఆనందోబ్రహ్మ - 10.30
స్క్రీన్ 3 - అర్జున్‌రెడ్డి - 9.50, 1.20, 7.25, 10.45
నేనే రాజు నేనే మంత్రి - 4.35

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

ఆర్మూర్ పీఎస్ పరిధిలో 541 గణేష్ మండపాలున్నాయి



సంతోష్ కుమార్, ఎస్సై, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి:ఆర్మూర్ పీఎస్ పరిధిలో ఎన్ని గణేష్ మండపాలు ఉన్నాయి. ?

ఎస్సై: ఆర్మూర్ పట్టణం , మండలంలోని వివిధ గ్రామాలలో 541 గణేష్ మండపాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: గణేష్ మండళ్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారా ?

ఎస్సై : ప్రతి గణేష్ మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేశాం. సంబంధిత పోలీసు సిబ్బంది ప్రతి రోజు హాజరై పాయింట్ బుక్‌లో సంతకం చేసి పరిస్థితులను పరిశీలిస్తారు.

ఆంధ్రజ్యోతి: ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకున్నారా?

ఎస్సై: వినాయక మండపాల వారికి మైక్ అనుమతిఇచ్చాం.నిమజ్జనంసందర్భంగా డీజేసౌండ్‌సిస్టంను నిషేధించాం.

ఆంధ్రజ్యోతి:సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించారా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్సై:సమస్యాత్మాక ప్రాంతాలను గుర్తించాం.చోట్ల పోలీసు పీకెట్ ఏర్పాటు చేశాం. నిమజ్జన సమయంలో శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలని గణేష్ మండళ్ల నిర్వాహకులకు శాంతి కమిటీ సమావేశాలలో సూచించాం.

ఆంధ్రజ్యోతి:వినాయకుల శోభ యాత్రకు ఏర్పాట్లు చేస్తున్నారా ?

ఎస్సై: వినాయకుల నిమజ్జనం సందర్భంగా శోభయాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. శోభయాత్ర ప్రశాంతంగా సాగేందుకు సహకరించాలని గణేష్ మండల నిర్వాహకులకు సూచించాం.

ఆర్మూర్ రూరల్

లెన్స్ స్టోరీ

బురదమయంగా రోడ్డు



ఆర్మూర్ మండలం కోటార్మూర్ శివారులోని విశాఖనగర్ సమీపంలో రోడ్డు బురదమయంగా మారింది. దీంతో ఆ రోడ్డునా వెళ్లే ప్రజలకు అసౌకర్యంగా మా రింది. గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులు స్పందించి రోడ్డును బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్మూర్ రూరల్

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువు

జర దేఖో!!



అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం



మంథనిలో మధ్యలో నిలిచిపోయిన అంగన్‌వాడీ కేంద్రం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం వివిధ గ్రామాలలో అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయి. మేజర్ గ్రామ జీపీలలో 6 నుంచి 7 వరకు అంగన్ వాడి కేంద్రాలు ఉన్నప్పటికి వీటికి సొంతభవనాలు లేక అన్ని కూడా అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. 5సంవత్సరాలలోపు చిన్నారులకు చదువుతో పాటు పౌష్టికాహా రం అందించాలన్న ఉద్దేశ్యంతో అంగన్‌వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధగ్రామాలలో అధిక సంఖ్యలో అంగన్ వాడి కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్క భవనా లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం కొంతకాలంగా చె బుతున్నప్పటికి అమలులో ఆచరణ సాధ్యం కావడం లేదు. మామిడిపల్లిలో ఏడు అంగ్‌వాడీ కేంద్రాలు నిర్వహి స్తుండగా ఒక దానికి మాత్రమే సొంత భవనం ఉంది. మిగిలిన ఆరు కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగున్నాయి. ఆలూర్‌లో ఏడు కేంద్రాలుండగా ఒకటి సొంత భవనం కాగా ఆరు కిరాయి ఇళ్ళలోనే వున్నాయి. ఇస్సాపల్లిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలుండగా వాటిని గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తు న్నాం. మంథనిలో నాలుగు కేంద్రాలుండగా ఒకటి సొంత భవనంలో నిర్వహిస్తున్నారు. మరొక భవన నిర్మాణానికి నిధులు మంజూరై పునాదుల వద్దనే నిలిచిపోయింది. రెండు అద్దె ఇండ్లలో కొనసాగుతున్నాయి. పెర్కిట్, కొటార్మూర్ గ్రామాలలో 7 అంగన్‌వాడీ కేం ద్రాలు ఉండగా ఒక్కదానికి కూడా సొంతభవనం లేదు. అద్దె భవనాలలోనే కొనసాగుతు న్నాయి. ఇక్కడ సొంతభ వనాలు నిర్మించ డానికి గ్రామ పంచాయితీవారు స్థలం సమకూర్చినప్పటికి ఇప్పటి వరకు నిధుల మంజూరుకు నోచుకోలేదు. సుర్భిర్యాల్ లో రెండు అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా భవనం నిర్మాణాలకు నిధులు మంజూ రయ్యా యి. ఒక్క భవనం పూర్తికాగా మరొకటి అసంపూర్తిగా ఉండడంతో కేంద్రం అద్దెభవ నంలోనే కొనసాగుతోంది. గోవింద్‌పేట్ లో నాలుగు అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా ఒక్క కేంద్రానికి మాత్రమే సొంతభవనం ఉం డగా మిగితా మూడు కేంద్రాలు అద్దె భవనంలోనే కొన సాగుతు న్నాయి.దేగాం గ్రామంలో అంగన్‌వాడి భవనం అసంపూర్తిగా ఉంది. అంకాపూర్‌లో 6 అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా ఒకటి మాత్ర మే సొంతభవనం ఉంది. మిగితా ఐదు కేంద్రాలు అద్దె ఇండ్లలోనే కొన సాగు తున్నా యి.ఇతర గ్రామాలలో సహితం అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవ నాలు లేక ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అంగ (13 పీఎఆర్ఎం 30) మాట్లాడుతున్న ఎంపిడివో లింగయ్య న్‌వాడి కేంద్రాలకు సొంతభవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు స్థలం చూపించాం..



పెర్కిట్ , కోటార్మూర్ గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలకు సొంతభవనాలు లేవు. పక్క భవనాల నిర్మాణానికి స్థలం కూడా సమకూర్చాం. నిధులు మంజూరు కాకపోవడంతో అంగన్‌వాడి భవనాలు నిర్మించలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించాలి. గతంలో కూడా పలు మార్లు అధికారులకు విన్నవించాం.

- లక్కారం విజయలక్ష్మి, సర్పంచ్ , పెర్కిట్

నిధులు మంజూరు చేసి సొంతభవనాలు నిర్మించాలి..



అంగన్‌వాడి కేంద్రాల సొంతభవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ఆలూర్ గ్రామంలో ఏడు అంగన్‌వాడి కేంద్రాలు ఉండగా ఒకటి మాత్రమే సొంతభవనం ఉంది. మిగితా ఆరు కేంద్రాలు అద్దె ఇళ్ళలోనే కొనసాగుతున్నాయి. అదే విధంగా అంగన్‌వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఆయాల పోస్టులను భర్తి చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

- కళాశ్రీ, సర్పంచ్, ఆలూర్

'వచ్చేనెల 15లోపు వందశాతం ఐహెచ్‌హెచ్‌ఎల్ పూర్తి చేయాలి'

ఆర్మూర్ రూరల్: వచ్చెనెల 15వ తేదీ లోగా వివిధ గ్రామాలలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో లింగయ్య తెలిపారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జీపీకార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 15 వరకు ఐహెచ్‌హెచ్‌ఎల్ నిర్మాణాలను వంద శాతం పూర్తిచేసి అక్టోబర్ 2వ తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ప్రకటించాలని అన్నారు.ఐహెచ్ హెచ్ఎల్ నిర్మాణాలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఈవోపీఆర్డీవో దామోదర్, ఏపీవో హేమలత,ఆల్తాఫ్,జీపీకార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రీగార్డులు అందజేయాలని వినతి

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కల రక్షణకు లయన్స్‌క్లబ్ తరపున ట్రీగార్డులు అందజేయాలని ఎంపీటీసీ బండారు మణిదీపిక కోరారు. ఈ మేరకు లయన్స్‌క్లబ్ కార్యదర్శిఆకుల రాజు, కోశాధికారి నీరజ్‌కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రీ గార్డులు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుజరాతి నివేదన్, చెన్నరవికుమార్,భుజంగ్‌రెడ్డి పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని నిజాంసాగర్ కెనాల్ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాటాడుతున్న ముగ్గురిని బుధవారం అరెస్టు చేసినట్టు ఎస్‌హెచ్‌వో సాతారాం తెలిపారు. వారి వద్ద నుంచి 4 వేల 50 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ హెచ్‌వో తెలిపారు.

సుర్భిర్యాల్‌లో వ్యవసాయాధికారుల క్షేత్ర ప్రదర్శన



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం సుర్భిర్యాల్ గ్రామంలో బుధవారం వ్యవసాయాధికారులు గ్రామ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా క్షేత్ర ప్రదర్శన, రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన 25 మంది రైతులకు ఎస్‌వీపీ ద్వారా ఖరీఫ్ సోయాబీన్ విత్తనాలను సబ్సిడీపై అందజేశారు. పంటలో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారి వి. గోపి రైతులకు వివరించారు. అనంతరం క్షేత్ర ప్రదర్శన చేసి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇవో నరేష్, రాటం సాయన్న, మల్కన్న, గణేష్, రైతులు పాల్గొన్నారు.

ఎంవీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీటీసీ

ఆర్మూర్ : ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని ఎంవీఐ కార్యాలయాన్ని బుధవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయంలోని రిజిస్ట్రర్‌లను ,రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజు ఎన్ని వాహనాలు రిజిస్ట్రర్ చేస్తున్నారు, ఎంతమందికి డ్రైవింగ్ లైసెన్స్‌లు మంజూరు చేస్తున్నారని , తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఏఎంవీఐ శ్రీనివాస్‌రావ్ ఉన్నారు.



ఎంవీఐ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీటీసీ

అంబేద్కర్ భవనానికి రూ. కోటి మంజూరు

ఆర్మూర్: ఆర్మూర్‌లో అంబేద్కర్ భవనానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసింది. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి కృషి మేరకు మంత్రి జగదీష్ రెడ్డి జీవో జారీ చేశారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దళితుల కోసం అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు.జర్నలిస్టు కాలనీలో 3500 గజాల భూమి కేటాయించారు. మొదట్లో ఎంపీ, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ నిధులతో భవనాన్ని నిర్మించాలని భావించారు. ఇందుకు నిబంధనలు ప్రతికూలంగా మారడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ నిధులుమంజూరు చేయించారు. అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎంపీ కవితకు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అర్గుల్ సురేష్, జీజీరాం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేజీవన్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారన్నారు.

జాతీయ స్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులకు సన్మానం



జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం పెర్కిట్ లోని శ్రీభాషిత హైస్కూల్ లో బుధవారం జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని వచ్చిన విద్యార్థులను కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ సన్మానించారు. ఈ నెల 25వ తేదీ నుంచి 27 వరకు బెంగుళూరులో రూరల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పోటీలలో పాఠశాల విద్యార్థులు గణేష్ , చంద్రభూపతి, సుజీత్ కుమార్, సాయికుమార్, నిఖిల్, రాహుల్, పాల్గొనగా వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజశర్మ, వైస్ ప్రిన్సిపాల్ వాణిరెడ్డి, పీఆర్వో రజితారెడ్డి పాల్గొన్నారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు, అన్నదానాలు

మెండోర : గణేష్ నవరాత్రుల సందర్భంగా మండలంలోని మెండోర, బుస్సాపూర్, కోడిచర్ల , సావెల్, వెల్కటూర్, పోచంపాడ్, దూదిగాం, చాకిర్యాల్, సోన్‌పేట్, గ్రామాల్లో గణనాథుల వద్ద బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామెరుగు గురడి రెడ్డి సంఘము సభ్యులు, సావెల్, వెల్కటూర్ యువజన సంఘాల సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

హలో..హలో.. నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

ఈ'సారీ'కి ఇంతే!

- గోదావరిలో పెరిగిన వరద ఉధృతి
- నిలిచిన వంతెన నిర్మాణ పనులు
- నేటితో ముగియనున్న గడువు



వరద పెరగడంతో నీటమునిగిన పిల్లర్లు

నందిపేట: నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లా ప్రజలను మరింత దగ్గర చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై చేపడుతున్న హైలెవల్ వంతెన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలకు విష్ణుపురి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేశారు. అందూరా, బాలేగాం ప్రాజెక్టుల ద్వారా సైతం నీటి విడుదల చేయడంతో గోదావరి నదిలో వరద పెరిగింది. దీంతో పిల్లర్ల నిర్మాణం కోసం వేసిన రోడ్డు మార్గం పూర్తిగా కొట్టుకుపోయింది. అసంపూర్తిగా జరిగిన పనులను పట్టుకొని నీటి ప్రవాహం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కొనసాగతుతోంది. దీంతో అసంపూర్తి పిల్లర్స్, గుంతలు తవ్వడంతోనే పనులు సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పనుల నిమిత్తం ఇక్కడికి చేర్చిన సిమెంట్, ఐరన్‌ను గట్టు అవతలి వైపునకు తరలించేశారు. కాగా వంతెన నిర్మాణ పనులు చేపట్టిన కంపెనీ కాంట్రాక్టు గురువారంతో ముగియనుంది. ఈ సంవత్సరానికి ఇక పనుల సంగతి ఇంతేనని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పిల్లర్ కోసం తవ్విన గుంత

ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వర్ మండలం పంచగుడి, నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం చౌడమ్మ కొండూర్ గ్రామాలను అనుసంధానం చేస్తూ గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.90 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఆదిలాబాద్ ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో 18 నెలల్లో పూర్తి చేస్తామని టెండర్ల ద్వారా దక్కించుకున్న బీవిఆర్ఎస్ కంపెనీ ఫిబ్రవరి 10న అగ్రిమెంట్ చేసుకుంది. పనుల్లో నిమగ్నమై పిల్లర్స్ కోసం పెద్ద క్రేన్‌ల సహయంతో డ్రిల్లింగ్ చేశారు. పనులు సాఫీగా జరగడం కోసం గోదావరి నదిలో రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకున్నారు. కూలీలు సిబ్బంది కోసం స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. కంకర కోసం క్రషింగ్ మిషన్‌ను అక్కడే నిర్మించారు. గడువులోగా 520 మీటర్ల పొడవునా వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆనీ పనులు ఆలస్యంగా ప్రారంభం కావడంతో 40 మీటర్లకు ఒకటి చొప్పున 12 మెయిన్ పిల్లర్లకు గాను 10 పిల్లర్లు మాత్రమే నిర్మించారు. అవి కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. మరో రెండు పిల్లర్ల నిర్మాణం పునాది స్థాయిలోనే ఉండిపోయాయి. వీటి నిర్మాణం కోసం గోదావరి రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల మహారాష్ట్రలోని నాందెడ్ జిల్లాలో కురిసిన అధిక వర్షం, దీనికి తోడు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో వరద బాగా పెరిగింది. వేసిన రోడ్డు మార్గం కొట్టుకుపోయింది. పుష్కర ఘాట్‌లు మునిగి దాదాపుగా ఒడ్డుకుచేరువలో వరద నీరు చేరింది. దీంతో వంతెన నిర్మాణం పనులకు బ్రేక్ పడింది. అక్కడ ఉన్న సామాగ్రిని గోదావరి అవతలి ఒడ్డుకు చేర్చారు. వర్షాకాలం పూర్తయ్యేంత వరకు పనులు తిరిగి ప్రారంభం కావని సంబంధిత అధికారి తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ భవన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ భుజంగ్‌రెడ్డి 40 మంది కంటి రోగులను పరిక్షించి ఆరుగురికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించారు. వీరిని కంటి శస్త్రచికిత్స నిమిత్తం నిజామాబాద్ లయన్స్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రతి సోమ, బుధ, శుక్ర వారాలలో నిర్వహిస్తున్న లయన్స్ కంటి వైద్య శిబిరాన్ని కంటి రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి ఆకుల రాజు, కోశాధికారి నీరజ్‌కుమార్, చెన్నరవి, బిజ్జు సంతోష్, గుజరాతి నివేదన్, చేపూర్ గణేష్, ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె వాయిదా

ఆర్మూర్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం గడువు కోరి నందున సెప్టెంబర్ 7 వరకు మున్సిపల్ కార్మికుల సమ్మె వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య తెలిపారు. ఆర్మూర్‌లో బుధవారం మున్సిపల్ కాంట్రాక్ట కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నవీన్ మిట్టల్ ట్రేడ్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరిపారని, సెప్టెంబర్ 7 వరకు గడువు కోరారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు కోరిక మెరకు 7 వరకు వాయిదా వేశామన్నారు. అప్పటిలోగా సమస్య పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు, లింగపురం బాబురావ్, అశోక్, శ్రీనివాస్, గంగారాం, సురేష్, జగన్, వెంకటేశ్, భాను పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నందిపేట: మండలంలోని డొంకేశ్వర్ గ్రామంలో ఉన్న ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్ ధృపతి కుమార్ బుధవారం తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అపరాద రుసుముతో సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు విద్యార్థులు సెల్ నెంబర్లు 9492881679, 9492480110, లేదా అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి. సుదర్శన్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు 'నియో లిటిల్ ఫ్లవర్' విద్యార్థులు



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

నందిపేట: మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు టి. ఖుషి(9వ), కె. ప్రజ్ఞ(8వ), ఎం.మల్లేశ్వరీ(8వ) రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ జి. అరుణ్, ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ కలాం, వ్యాయామ ఉపాధ్యాయుడు వికాష్ రాజ్ బుధవారం అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు సెప్టెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన అండర్-14 జిల్లా స్థాయిలో జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు వివరించారు.

వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం

మాక్లూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండలంలోని మాదాపూర్‌గ్రామంలో చిల్డ్రన్స్ యూత్ గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సతీష్, నిర్వాహకులు నీరడిపోతన్న, భూమన్న, లచ్చన్న, శంకర్, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు మండలాల్లో కాంగ్రెస్ బూత్ కమిటీలు పూర్తి

నందిపేట: మాక్లూర్, నందిపేట మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలు పూర్తయ్యాయి. నందిపేట మండలంలో 51 బూత్ కమిటీలు, మాక్లూర్ మండలంలో 49 బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలతో కూడిన జాబితాను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాహేర్ బిన్ హందాన్‌కు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొట్టాల లింగారావు, నందిపేట, మాక్లూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి నర్సాగౌడ్, వెంకటేశ్వర్ రావు, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు, కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేను విజయవంతం చేయండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

మాక్లూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వేల్లో రైతులు, నాయకులు మమేకమై విజయవంతం చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మండల కార్యాలయం వద్ద అర్హులైన 79మందికి కల్యాణలక్ష్మి, ఆరుగురికి షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు చేపడుతోందని అన్నారు. సెప్టెంబరు 1నుంచి 9వ తేది వరకు గ్రామ రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 15మంది సభ్యులతో మండల కమిటీ ఏర్పాటు చేస్తామని, ఎంపికైన సభ్యులకు హైదరాబాద్‌లో 5రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. రైతు కమిటీల ద్వారా రైతులకు గిట్టుబాటు ధరతో పాటు నాణ్యమైన విత్తనాలు ఎరువుల కొరతలేకుండా చూడడం జరుగుతుందన్నారు. గ్రామం యూనిట్‌గా రెవెన్యూ రికార్డుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. బ్రిటీష్, నిజాం కాలం నాటి భూ రికార్డులు అమలవుతున్న నేపథ్యంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యల నివారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో రైతులకు ఇబ్బందులు తెలత్తకుండా రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గురిజాల శిరీష, వైస్ ఎంపీపీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, నాయకులు విఠల్‌రావ్, రజనీశ్, తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సక్రియనాయక్ పాల్గొన్నారు.

ఐదు గ్రామాల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పర్యటన

నందిపేట: మండలంలోని డొంకేశ్వర్, అన్నారం, సిర్పూర్, జిజి నడ్కుడ, గాదేపల్లి గ్రామాల్లో బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పర్యటించారు. కాలనీల్లో తిరుగుతూ సమస్యల గురించి స్థానికుల వద్ద ఆరా తీశారు. మురికి కాలువలు, సీసీ రోడ్డు, సింగిల్ ఫేజ్ మోటార్లు అవసరం ఉన్న చోట స్థలాలను పరిశీలించారు. అర్హులకు పింఛన్లు వెంటనే ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నక్కల భూమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉల్లి శ్రీనివాస్ గౌడ్, సిలిండర్ లింగం, స్థానిక సర్పంచ్‌లు హరిదాస్, ఎంపిటీసీ సభ్యులు బాల గంగాధర్, సొసైటీ చైర్మన్ భోజారెడ్డి, లిఫ్ట్ చైర్మన్ బాబురావు, నాయకులు మల్లారెడ్డి, బార్ల పెద్ద సాయరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భూమాగౌడ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తపల్లిని రెవెన్యూ గ్రామం చేయాలని వినతి..

మాక్లూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయాలని కోరుతూ బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గుంజీల్లో కలిపి ఉండడంతో ప్రతి పనికీ ఆ గ్రామానికి వెళ్ళాల్సి వస్తుందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రావు, సుబ్బారావు, సాయిబాబతో పాటు 80 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?


ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు

మేడపై మేడ.. అనుమతులు ఏడ?

●నగరంలో అడ్డగోలుగా భవన నిర్మాణాలు ●పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

'ఆంధ్రజ్యోతి' ప్రత్యేకం



(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లక్ష్మీ కాలువ పై వంతెనను ఎప్పుడు నిర్మిస్తారోనని కాలనీ వాసులు ఎదురుచూస్తున్నారు. గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేసి 60 మందికి కాలువ అవతలి వైపు ప్లాట్లు కేటాయించారు. రోడ్డుకు, కాలనీకి కాలువ ఉండడంతో వంతెన అత్యవసరం అయింది. కాలనీ ఏర్పాటు సమయంలో కాలువపై వంతెన నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ తొమ్మిదేళ్ళు గడుస్తున్నా నేటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో కాలనీకి వెళ్ళాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీకి వెళ్లేవారు కాలువలోంచి దిగి పోవాల్సిన దుస్థితి. చుట్టు ప్రక్కల రైతుల పంట పొలాలు ఉండడంతో కొందరు ప్రత్యామ్నాయంగా వంతెనను నిర్మించుకున్నారు. ప్రస్తుతం కాలనీ వాసులు దీనిపైనుంచే రాకపోకలు కొనసాగిస్తున్నారు. కానీ కాలనీకి, వంతెనకు దూరం ఉండడంతో నడవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ప్రస్తుతం కాలనీలో సుమారు 50 మంది కుటుంబాలు నివసిస్తుండగా,మరి కొందరు ఇళ్ళను నిర్మించు కుంటున్నారు.ఇందిరమ్మ గృహాలు నిర్మించుకోకుంటే వారికి కేటాయించిన ఇంటి స్థలాలను జప్తు చేస్తామన్న అధికారులు హెచ్చరించడంతో అప్పులు చేసిమరీ ఇళ్ల నిర్మించుకున్నారు. జప్తు చేస్తామన్న అధికారులు వంతెన నిర్మాణంలో ఎందుకు స్పందించరని పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలే కాలనీలో ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో నీటి సౌకర్యం, రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. వర్షపు నీరు నిలిచి అంత ర్గత రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నా యి. దీంతో నడవాలంటేనే ఇబ్బందులుపడుతున్నారు.అదీ కాక కాలనీ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పులు చేసి ఇళ్ళను నిర్మించుకుంటే కనీ స వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు స్పందించి వంతెన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వంతెన ఏర్పాటు చేయాలి..



కాలనీలోకి వెళ్లాలంటే వంతెన తప్పనిసరి అవసరం కాబడ్డి తక్షణమే అధికారులు స్పందించి ఏర్పాటు చేయాలి. కాలువ దాటేందుకు ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవం లేదు. గతంలో ఇందిరమ్మ కాలనీలో గృహాలు నిర్మించుకోకుంటే తిరిగి తీసుకుంటామన్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు. వంతెన నిర్మాణం మరో సమస్యగా మారుతుంది. అధికారులు స్పందించి వంతెన ఏర్పాటు చేయాలి.

- అనికేసుల రమేష్, కాలనీ వాసుడు

కాలనీలో అన్నీ సమస్యలే..



ఇందిరమ్మ కాలనీలో అన్నీ సమస్యలే. కాలనీలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతోంది. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మరికి నీరు రోడ్లపైకి చేరి మురికి కూపంలా తయారవుతోంది. దీంతో రోగాల బారిన పడుతున్నాము. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

- చిరంజీవి, ఇందిరమ్మకాలనీ వాసుడు

రాజానగర్‌లో ముగ్గుల పోటీలు

నందిపేట: మండల కేంద్రంలోని రాజానగర్ దుబ్బా ప్రాంతంలో ఉన్న ఫ్రీడమ్ యూత్ గణేష్ మండలి ఎదుట బుధవారం నిర్వాహకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు ముగ్గులు వేయడానికి పోటీ పడ్డారు. సందేశాత్మకమైన ముగ్గులు వేసి రంగులు అద్దారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన యువతులకు, చిన్నారులకు త్వరలోనే బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దశరత్, శ్రీనివాస్, ప్రనీల్, కిరణ్, తదితరులు ఉన్నారు.

కాకతీయ కాలువకు నీటి విడుదల

మెండోర : ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వస్తుందని ప్రాజెక్టు డీఈ జగదీష్ బుధవారం తెలిపారు. గణేష్ నిమజ్జనాలకు కాకతీయ కాలువకు 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డీఈ తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 29435 వేల క్యూసెక్కుల నీరు వస్తుందని డీఈ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగుల (90టీఎంసీలు) కాగా బుధవారం సాయంత్రానికి 1072.30 అడుగుల (33.763 టీఎంసీలు) నీటి నిల్వ ఉందని గత ఏడాది ఇదే సమయానికి 1073 .10 (35.465టీఎంసీలు) నీటి నిల్వ ఉందని జూన్ 1వ తేదీ నుంచి ప్రాజెక్టులోకి 24.460 టీఎంసీల వచ్చిందని డిఈ జగదీష్ తెలిపారు.


శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం

వినాయకుల నిమజ్జనం శోభాయమానంగా జరుపుకోవాలి

- ఆర్మూర్ ఏసీపీ శివకుమార్


నందిపేటలో నిర్వాహకులతో మాట్లాడుతున్న ఏసీపీ

నందిపేట: వినాయకుల నిమజ్జనాన్ని ప్రతీ ఒక్కరూ శోభాయమానంగా జరుపుకోవాలని ఆర్మూర్ ఏసీపీ శివకుమార్ అన్నారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని పాతూర్, సుభాష్, హనుమాన్ గల్లీ, రాజానగర్ వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు ఏసీపీ శివకుమార్, ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహ స్వామి, ఎస్ఐ జాన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వివాదాలకు తావివ్వకుండా నిమజ్జనం ప్రశాతంగా జరపుకోవాలని సూచించారు. రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు గురించి ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో అధికారులతో ఆయనే స్వయంగా మాట్లాడారు. డీజేలు నిషేదించామని, ప్రతీ ఒక్కరు సమ్యమానం పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. సెప్టెంబర్ 4న జరిగే గణేష్ నిమజ్జన శోభయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నందికేశ్వర ఆలయాన్ని సందర్శించారు. పూజా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాసరి రాంచంధర్, యూత్ సభ్యులు మూడెడ్ల లింగం, నాగ తారక, తదితరులు ఉన్నారు.

'మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి'

మోర్తాడ్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని ప్రతీ కుటుంబం పేదరికాన్ని అధిగమించాలని ఎంపీపీ కల్లెడ చిన్నయ్య అన్నారు. బుధవారం మండల సమఖ్య కార్యాలయంలో మోర్తాడ్, ఏర్గట్ల మండల సమాఖ్యల మహాజన సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కల్లెడ చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతేకాక డీఆర్‌డీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వినయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించిన పథకాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, హరితాహారం కార్యక్రమాలలో పాల్గొని లక్ష్యం సాధించడం పట్ల మహిళా సంఘాలను అభినంధించారు. మోర్తాడ్ మండల సమాఖ్యకు రూ. 3లక్షల 20వేల 898 లు, ఏర్గట్ల మహిళా సమాఖ్యకు రూ. 8లక్షల 28వేల 820లు ఆదాయం రావడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎంపిడీవో శ్రీనివాస్, డీబీఎమ్ నూకల శ్రీనివాస్, సర్పంచ్ దడివె నవీన్, ఏపీఎమ్ ప్రమీల, వీసీలు శ్రీనివాస్, మహేంధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జాస్మిన్, గ్రామ సంఘాల వీవోఏలు పాల్గొన్నారు.

బషీరాబాద్ ఉన్నత పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల వితరణ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం అదే ఆగ్రామానికి చెందిన ఎన్నారై దాత బందెల రమేష్ పది వేల రూపాయల విలువచేసే 10 సీలింగ్ ఫ్యాన్‌లను వితరణ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీరాముల మురళి, టీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బోడ దేవేందర్, వీడీసీ కార్యదర్శి బైకన్ మహేష్, బీసీఏ యువజన సంఘం సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ దాడి చేశారని మహిళ ఫిర్యాదు

వేల్పూర్: మండలంలోని పడిగెల గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు హన్మంత్‌రావు దాడి చేశారంటూ అదే గ్రామానికి చెందిన మాడవేడి సత్యగంగు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కృష్ణ తెలిపారు. గత 23 ఏళ్ల క్రిందట తనకు ఇంటి స్థలం ఇప్పిస్తానని చెప్పితన వద్ద డబ్బుతీసుకున్న ఎంపీటీసీ హన్మత్‌రావు ఇప్పటి వరకు ఇంటి స్థలం ఇప్పించగపోగా తీసుక్ను డబ్బులు కూడ తిరిగ ఇవ్వలేదని ఆమె పిర్యాదులో పేర్కోంది. ఈ విషయమై బుధవారం గ్రామంలోని ప్రజభవన్‌లో మాట్లాడుకుందామని పిలిపించుకొని ఏమి మాట్లాడకుండానే ఎంపీటీసీ హన్మత్‌రావు ఆయన కుమారుడు విక్రమ్ కలిసి కుర్చీతో తనపై దాడిచేశారని ఫిర్యాదులో పేర్కొనట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమేదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తమను తిట్టిందని ఎంపీటీసీ ఫిర్యాదు

తమకు సంభందించిన ప్లాట్‌కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సత్యగంగు తనవద్దే ఉంచుకున్న విషయమై మాట్లాడుతుండగా సత్యగంగు బూతులు తిడుతూ మాట్లాడిందని అందుకు ఆమెపై తగు చర్య తీసుకోవాలని ఎంపీటీసీ హన్మత్‌రావు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

గణేష్ మండపాల వద్ద అన్నదానం


భీమ్‌గల్‌లో సత్యనారాయణ పూజలో పాల్గొన్న మహిళలు


వన్నెల్(బి)లో అన్నదానం చేస్తున్న యువకులు


రెడ్డీస్ యూత్ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

భీమ్‌గల్: వినాయక చవితి నవరాత్రి ఉత్సావాల్లో బాగంగా బుధవారం దాదాపు వినాయక మండళ్ల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన సత్రాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని విఘ్నేశ్వర కాలనీలో (న్యూబస్టాండ్) ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కాలనీవాసులు నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనం తరం నిర్వహించిన అన్నదాన సత్రంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలో నందీశ్వర యూత్, భవన నిర్మాణ కార్మిక సంఘాలతో పాటు వివిధ మండలపాల వద్ద అన్నదాన సత్రాలు నిర్వహించారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని వివిధ గణేష్ మండపాలలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్ కాలనీలోని పద్మశాలి తర్ప, పెద్దబజార్‌లో యువజన సేవయూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు గణేష్ మండపాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ తర్ప ఆధ్వర్యంలో నూతనంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన త్రివేణి గంగాధర్ , మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లును పద్మశాల కులస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుద్దెటి రమేష్, యువసేన సభ్యులు గోపి, ప్రసాద్, సదాశివ్, గాంజిం సతీష్ పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన మండపాల వద్ద బొజ్జగణపయ్యలకు నిర్వాహకులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మండలపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జోరుగా నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామంలోని కదిలే వినాయకుడి వద్ద చట్టు పక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ముప్కాల్ మండలం నాగంపేట్‌లో వీఐపీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని రూ. 1. 50 లక్షల కరెన్సీ రెండు వేలు, ఐదు వందల నోట్లతో అలంకరించారు. బాల్కొండ మండలం వన్నెల్(బి)లో యువకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముప్కాల్‌లో యాదవ యూత్, పద్మశాలీ సంఘం సభ్యులు అన్నదానం చేశారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో వివిధ గ్రామాలలోని మండపాలలో కొలువుదీరిన వినాయకవిగ్రహాలవద్ద భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా మండపాలవద్ద నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న అన్నదాన సత్రాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరువుతున్నారు. కమ్మర్‌పల్లిలో ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదకొండడుగుల వినాయకుడివద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం రెడ్డిస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శ్రీసత్యనారాయణవ్రతం, ప్రత్యేక పూజా, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పార్శెపు జైపాల్ రెడ్డి, సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

వేల్పూర్ గ్రంథాలయానికి చేరిన కొత్త పుస్తకాలు

వేల్పూర్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు కొత్తగా పుస్తకాల రచనాలు మంజూరు చేశారు. వేల్పూర్ శాఖ గ్రంథాలయానికి పుస్తకా రచనాలు వచ్చినట్లు గ్రంథాలయ పాలకురాలు కె. శ్వేత తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటం, చాకలి ఐలమ్మ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్లేషనాత్మక అధ్యాయనం , కొమరభీమ్, కులవ్యవస్థ, బీసీ సమస్య, దళిత ఉద్యమాల తెలంగాణ రాష్ట్ర చరిత్ర, ఆధునిక భారత చరిత్ర, తెలుగు నాట, బాబాసాహెబ్ రచనల పుస్తకాలు వచ్చాయన్నారు. మహాత్మజ్యోతి రావుపులే, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవిత చరిత్ర, తెలంగాణ ఉద్యమపోరాటంలో జయశంకర్ పాత్ర వంటి రకాల పుస్తకాలు వచ్చాయన్నారు. ఈపుస్తకాలప్రదర్శనలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అభివృద్ధి చేయని నాయకులకు పాలించే హక్కు లేదు'

మెండోర : గ్రామాన్ని అభివృద్ధి చేయని పాలకులు, గ్రామాన్ని పాలించే హక్కు లేదని పోచంపాడ్ ఎంపీటీసీ రుమా ఖాలీమా మిష్భానోద్దిన్ అన్నారు. మండలంలో బుధవారం పోచంపాడ్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఓట్లతో గెలిచి గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు పాలించే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మిష్బా, నరహరి, సంపంగి, ప్రమోద్, సాగర్‌రెడ్డి, అనిల్ బాబు, సంజీవ్‌రావు, గంగాధర్, శ్రీధర్‌గౌడ్, నాగరాజ్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

వాడీలో గొర్రెల పంపిణీ

వేల్పూర్ : మండలంలోని వాడీ గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీలో 16 మంది కుర్మయాదవులకు మంజూరైన గొర్రెలను బుధవారం సర్పంచ్ బొల్లి లక్ష్మీరాజేశ్వర్, ఎంపీటీసీ గోలీ ఆనంద్‌లు పంపిణీ చేశారు. గ్రామంలో 16 యూనిట్లకు చెందిన 16 మంది లబ్ధిదారులకు ఒక్కొకరికి 21 గొర్రెల చొప్పున 336 గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌వీర్, తహసీల్దార్ చందన, గ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్, వీఆర్వో రాజేశ్వర్, కుర్మసంఘం సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎంఈవోకు టీఎస్‌యూటీఎఫ్ సన్మానం

బాల్కొండ: జిల్లా ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకున్న బట్టు రాజేశ్వర్‌ను బుధవారం టీఎస్‌యూటీఎఫ్ బాల్కొండ, ముప్కాల్, మెండోర మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, మూడు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రఘు, శ్యాసుందర్, రవికుమార్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కారెపల్లిలో సీసీరోడ్డు పనుల్ని ప్రారంభించిన జడ్పీటీసీ

భీమ్‌గల్: మండలంలోని దేవక్కపేట గ్రామ పంచాయితీ పరిధిలోని కారెపల్లి గ్రామంలో ఈజీఎస్‌లో భాగంగా మంజూరయిన 10 లక్షల రుపాయలతో సీసీ రోడ్లకు బుధవారం జడ్పీటీసీ లక్ష్మీ ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సహాకారంతో గిరిజన గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని జడ్పీటీసీ లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో శర్మనాయక్, గుణవీర్‌రెడ్డి, తండా నాయకులు బీక్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

' ఉద్యోగ భద్రత కల్పించాలి'

కమ్మర్‌పల్లి: గత పదేళ్లుగా చాలీచాలని జీతంతో విధులు నిర్వర్తిస్తున్న తమకు వేతనాలు పెంచుతూ ఉద్యోగ భద్రత కల్పిచాలని కోరుతు బుధవారం సాక్షరభారత్ కమ్మర్‌పల్లి మండల, గ్రామాల సమన్వయకర్తలు ఎంపీపీ మలావత్ కౌసల్యప్రకాష్, ఎంపీడీవో రాజేశ్వర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. గ్రామాలలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగ తీర్చిదిద్దుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలను ప్రజవద్దకు తీసుకెలతున్న తమ బతుకులు మాత్రం అంతంతమాత్రగానే ఉంటున్నాయని అక్షరాల వెలుగులు నింపే మాబతుకులు ఉద్యోగబద్రత కోసం ఆరాటపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వయోజన విద్య గ్రామ కోఆర్డినేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కమలాకర్, మండల కోఆర్డినేర్ ఎండి సాజీత్, గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

'సాక్షార భారత్ కేంద్రాలు సమయపాలన పాటించాలి'

మోర్తాడ్: మండలంలోని సాక్షార భారత్ కేంద్రాలను గ్రామ కోఆర్డినేటర్‌లు సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సాక్షార భారత్ కోఆర్డినేటర్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో గ్రామాల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి'

కమ్మర్‌పల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కులను కాలరాసే విధంగా కేంద్రం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలుపర్చాలని పీఆర్టీయూ కమ్మర్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు సుంకరి నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం కమ్మర్‌పల్లిలో నిర్వహించిన మండల పీఆర్టీయూ సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంవల్ల విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ వర్తించే అవకాశం లేకుండా పోతుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకున్నఈపిఎఫ్ స్థానంలో పెన్సన్‌విధానాన్ని అమలుపర్చాలని డిమాండ్ చేశారు.

1న సామూహిక సెలవుకు సంపూర్ణమద్దతు..

సీపీఎస్ రద్దును కోరుతు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సెప్టెంబర్ 1న సామూమక సెలవు కార్యక్రమాన్ని పీఆర్టీయూ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగాధర్, పీజీహెచ్‌ఎంలు కే గంగాధర్, మధుసూధన్, సాయన్న, టీరాజేశ్వర్, సత్యనారాయణగౌడ్, రాధాకిషన్, నరేందర్, నరేస్, కేసి సదాశివ్, రోహిత్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విధినిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తేనే గుర్తింపు'


బదిలీ అయిన ఆర్ఐ భిక్షపతిని సన్మానిస్తున్న ఆర్డీవో

కమ్మర్‌పల్లి: ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని వీఈనిర్వహనలో బాధ్యత యుతంగా పనిచేసిన ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుందని ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి ఆర్ఐగా నాలుగేళ్లుగా పనిచేసి డిచ్‌పల్లిమండలానికి పదోన్నతిపై బదిలీ ఆయిన బిక్షపతి విడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ప్రజలకు అందించాల్సిన సేవల్లో ఎలాంటి జాప్యం చేయకుండా సాధ్యాసాధ్యాలను బట్టి సకాలంలో పనులు చేసిపెట్టిన ఉద్యోగి మన్ననలను పొందుతాడన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెలుతున్న ఆర్ఐ బిక్షపతిని స్థానిక ఎంపీపీ మలావత్ కౌసల్యప్రకాష్, స్థానిక తహసీల్దార్ అర్చన, ఎంపీడీవో రాజేశ్వర్, మోర్తాడ్, బాల్కొండ తహసీల్దార్‌లు సూర్యప్రకాష్, పండరినాథ్‌లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీ సురేష్, టీఆర్ఎస్ నాయకులు రేగుంట దేవేందర్, బోడ దేవేందర్, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ఐ సృజని, సర్వేయర్ సతీష్, విఆర్‌వోలు రమేష్, ఆనంద్, అశోక్, జిన్నా, గంగాధర్, రవిందర్, అనంతం, రవి, శకరయ్య, మండల రేషన్‌డీలర్లు, కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

'మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థికాభివృద్ధి చెందాలి'

భీమ్‌గల్: మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం అందించే రుణసౌకర్యాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని భీమ్‌గల్ ఎంపీపీకొండగోదావరి అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల మహిళా సమాఖ్య 11వ వార్షికోత్సవం మహజనసభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీపీ కొండగోదావరి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సాధించాలంటే మహిళా సంఘాల పాత్ర కీలకమైందన్నారు. జడ్పీటిసిలక్ష్మీ మాట్లాడుతూ మహిళా సాధికారత సాదనలో ఐకేపీ పాత్ర బాగుందన్నారు. సభ ప్రారంభించాలని ముందు ఏపీఎం పద్మయ్య వార్షిక నివేదిక, ప్రణాళికను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీవో లింగయ్య నాయక్, భీమ్‌గల్ ఎంపీపీ పద్మయ్య, ఏపీఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, సీనియర్ సీసీలు గ్రామాల మహిళా సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొండ గోదావరి

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కధువా సి) కార్గిల్ డి) రాజేరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహాల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కొర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జార్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

		13) బి	20) ఎ	27) బి	34) బి
1) సి	7) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
2) డి	8) డి	15) బి	22) బి	29) డి	36) డి
3) బి	9) ఎ	16) బి	23) బి	30) ఎ	37) సి
4) ఎ	10) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
5) ఎ	11) బి	18) సి	25) బి	32) ఎ	39) డి
6) బి	12) డి	19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం

2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారిసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్

3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంబన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్

4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం

5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్

6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్

7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ

8. పేపర్ మీద వేలిముద్రలను కనుగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు

9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు

10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం

11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2

12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్

13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్

14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్

15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్

16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ

17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్

18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా

19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు

20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది

21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది

23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల

24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం

25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి

26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు

27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే

28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్

29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం

31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C

32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు

33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం

34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం

35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%

36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం

37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6

39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16

40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు

41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తును బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని

42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత

43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి

44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్

45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్

అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు

వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి

విభాగం: జూనియర్ సైన్స్

అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజీలు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఎ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)

పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న

ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.

స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బీఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)

స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.

పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు

వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ

కాలవ్యవధి: 24 వారాలు

కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్

కోర్సు వ్యవధి: 24 వారాలు

కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు

కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు

కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

జలాశయాల్లో జలకళ

- శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు
- 34టీఎంసీలకు చేరిన నీటి నిల్వలు
- నిజాంసాగర్ ప్రాజెక్టులోకి రెండు వేలకుపైగా క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- నిండుకుండల్లా.. పోచారం, సింగీతం
- కౌలాస్‌లో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం



(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఉభయ జిల్లాలోని భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు క్రమంగా జలకళను సంతరించుకుంటున్నాయి. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని ఎస్సారెస్పీకి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ఇప్పటికే నీటినిల్వలు 34 టీఎంసీలకు చేరాయి. నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో స్వల్పంగా పెరిగింది. 2316 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇక చిన్నతరహా ప్రాజెక్టు పోచారంతో పాటు సింగీతం రిజర్వాయర్ నిండుకుండల్లా మారాయి. కౌలాస్‌నాలా ప్రాజెక్టులో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.

● ఎస్సారెస్పీకి భారీగా వరద నీరు..

ఎస్సారెస్పీలో నీటిమట్టం క్రమంగా వృద్ధి చెందుతోంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద పెరుగుతోంది. రెండు రోజులుగా 30వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు ప్రతీరోజు వచ్చిచేరుతోంది. జిల్లాలో వర్షాలు చెదురుమదురుగానే ఉన్నా, మహారాష్ట్రలో భారీ వర్షాలతో వరద పెరిగింది. మరో రెండు రోజుల పాటు ఈ వరద కొనసాగే అవకాశం ఉంది. ఇదే రీతిలో వరద వస్తే ప్రాజెక్టు నీటిమట్టం 40 టీఎంసీలకు పైగా దాటుతుందని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఖరీఫ్ పంటల కోసం నీటి విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సారెస్పీలోకి జూన్, జూలై నెలల్లో వరద రాలేదు. ఆగస్టు నెలలోనే రెండుసార్లు కురిసిన వర్షాలకు వరదలు వచ్చాయి. ప్రాజెక్టులో 8 టీఎంసీల నీరు ఉండగా, ప్రస్తుతం 34 టీఎంసీలకు చేరింది. ఈ ఒక్క నెలలోనే సుమారు 26 టీఎంసీలకు పైగా వరదనీరు వచ్చిచేరింది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి ఎగువనున్న అందూరా, బాలేగాం, విష్ణుపురి ప్రాజెక్టులు నిండాయి. వీటిపైన ఉన్న మిగిలిన చిన్న ప్రాజెక్టులు కూడా నిండటంతో దిగువకు వరద నీరు వచ్చిచేరుతోంది. ఔరంగాబాద్ సమీపంలోని జైక్వాడ్ ప్రాజెక్టులోకి కూడా వరద వచ్చి చేరుతోంది. ఆ ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో నిండితే ఎస్సారెస్పీకి వరద ఉధృతి పెరిగే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా, ప్రస్తుతం 1072.40 అడుగులకు చేరింది. ప్రాజెక్టులో 90 టీఎంసీల సామర్థ్యానికిగానూ, ప్రస్తుతం 34 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 30 వేల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో వస్తోంది. ఇదే రీతిలో కొనసాగితే సెప్టెంబరులో మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు.

● కందకుర్తి వద్ద పెరుగుతున్న ప్రవాహం..

రెండు రోజులుగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గోదావరిలోని శివాలయం చుట్టూ వరదనీరు చేరింది. మహారాష్ట్ర అధికారుల సమాచారం మేరకు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ఎస్సారెస్పీలో వరద ప్రవాహం పెరుగుతుండటంతో ఈ ఖరీఫ్‌కు నీళ్లు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని ఇంజనీర్లు మూడు రోజుల కిందట హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రాజెక్టులోకి 40 టీఎంసీల నీరు చేరగానే ఎల్‌ఎండీ ఎగువ ప్రాంతంలోకి మొదట నీటిని విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎల్‌ఎండీకి ఎగువ ప్రాంతంలో సుమారు 5.4 లక్షల ఎకరాల ఆయకట్టుంది. నిజామాబాద్‌లోని లక్ష్మీకాలువ, నిర్మల్ జిల్లాలోని సరస్వతీ కాలువతో పాటు కాకతీయ కాలువ ద్వారా జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు నీరందిస్తారు. మహారాష్ట్రలో భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రవాహం పెరిగే అవకాశముండటంతో ప్రాజెక్టు నీటిమట్టం 40 టీఎంసీలు దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు తాము నీటి విడుదల కోసం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతంలో గణేష్ నిమజ్జనాల కోసం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం మూడువేల క్యూసెక్కుల నీటిని కాకతీయ కాలువకు విడుదల చేశారు. ఎస్సారెస్పీకి మరో మూడు రోజుల వరకు ఇదే రీతిలో వరద ప్రవాహం వచ్చే అవకాశం ఉందని ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రామారావు తెలిపారు.

● నిజాంసాగర్‌లోకి 2,316 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో..

నిజాంసాగర్ : నిజాంసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతున్నాయి. సింగూరులోకి 3,115 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటి సామర్థ్యం 525.600 మీటర్లకుగానూ, 521.925 మీటర్లకు చేరుకుని 21.354 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి మంజీరా వెంట 2,316 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో 1405 అడుగులకుగానూ 1,386.50 అడుగులతో 2.797టీఎంసీల నీరు నిల్వ ఉందని నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్వహణ అధికారి దత్తాత్రేయ తెలిపారు.

● పొంగిపొర్లుతున్న పోచారం..

నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువనున్న పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. రెండు రోజుల కిందటే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1.820 టీఎంసీలకు చేరుకుంది. దీంతో వస్తున్న వరద దిగువనున్న నిజాంసాగర్‌లోకి చేరుతోంది. సింగీతం రిజర్వాయర్ సైతం పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

● స్వల్పంగా పెరిగిన కౌలస్‌నాలా నీటి మట్టం

జుక్కల్ : కౌలస్‌నాలా ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుందని, దీంతో ప్రాజెక్టు నీటిమట్టం స్వల్పంగా పెరిగిందని ప్రాజెక్టు ఏఈ గజానన్ బుధవారం తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 458 మీటర్లకుగానూ, ప్రస్తుతం 455.80 మీటర్లకు చేరినట్లు తెలిపారు. 1.237 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 0.729 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. ప్రాజెక్టులోకి 104 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు ఎగువన మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాల్లో వర్షాలు పుష్కలంగా కురిస్తే ప్రాజెక్టులో వరద నీరు ఎక్కువగా వచ్చి చేరుతుందని చెప్పారు. ప్రాజెక్టు ఆయకట్టుకు గురువారం నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

రెవెన్యూశాఖలో భారీగా బదిలీలు, పదోన్నతులు

నిజామాబాద్ అర్బన్: రెవెన్యూ శాఖలో ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పిస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఆర్‌ఐలను సీనియర్ అసిస్టెంట్లుగా, సీనియర్ అసిస్టెంట్లను ఆర్‌ఐలుగా బదిలీలు చేశారు. అలాగే పదకొండుమంది జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లు, ఆర్‌ఐలుగా, ఏడుగురు వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. జిల్లాలో రెండేళ్లకు పైగా ఒకేచోట పనిచేస్తున్న వారికి బదిలీలు నిర్వహించారు.

బదిలీలు, పదోన్నతులు పొందిన వారు వీరే..

ఉద్యోగి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎం. శ్రీనివాస్	ఆర్‌ఐ, నిజామాబాద్ సౌత్	సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ కార్యాలయం, సిరికొండ.
కే.సంతోష్‌కుమార్	ఆర్‌ఐ, నిజామాబాద్ రూరల్	సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ కార్యాలయం, మోపాల్.
కే.రవీందర్‌రెడ్డి	ఆర్‌ఐ. నవీపేట్	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
దేవిసింగ్	ఆర్‌ఐ, మాక్లూర్	సీనియర్ అసిస్టెంట్, సీసీ టు జేసీ.
ఎంఏ.వాహిద్	ఆర్‌ఐ, ఇందల్‌వాయి	సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం, ఆర్మూర్.
ఫయాజ్ అలీ	ఏఆర్‌ఐ, నందిపేట్	సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ కార్యాలయం, నవీపేట్.
టీ.సరిత	ఆర్‌ఐ, వేల్పూర్	సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం, నిజామాబాద్.
ఎం.సాయికిరణ్‌గౌడ్	ఆర్‌ఐ, జక్రాన్‌పల్లి	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
ఎస్.భిక్షపతి	ఆర్‌ఐ, కమ్మర్‌పల్లి	సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ కార్యాలయం, డిచ్‌పల్లి.
వీ.అశోక్‌సింగ్	ఆర్‌ఐ, బోధన్	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
ఆలియాబేగం	ఏఆర్‌ఐ, బోధన్	సీనియర్ అసిస్టెంట్, సబ్‌కలెక్టర్ కార్యాలయం, బోధన్.
దివ్య	ఆర్‌ఐ, ఎడపల్లి	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
క్రాంతికుమార్	ఆర్‌ఐ, రెంజల్	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
ఖాజానజీరుద్దీన్	సీనియర్ అసిస్టెంట్ కలెక్టరేట్	ఆర్‌ఐ, నవీపేట్.
జలేందర్	సీనియర్ అసిస్టెంట్, ధర్పల్లి	ఆర్‌ఐ, వేల్పూర్.
మహ్మద్ షఫీఉద్దీన్	సీనియర్ అసిస్టెంట్, రుద్రూరు	ఆర్‌ఐ, ఇందల్వాయి.
బీ.నారాయణ	సీనియర్ అసిస్టెంట్, మోపాల్	ఆర్‌ఐ, మోపాల్.
జే.సూర్యం	సీనియర్ అసిస్టెంట్,	ఆర్‌ఐ, నిజామాబాద్ సౌత్. డిప్యుటేషన్ టు ఆర్డీవో కార్యాలయం.
బీ.స్రవంతి	సీనియర్ అసిస్టెంట్, బోధన్	ఆర్‌ఐ బోధన్, డిప్యుటేషన్ టు సబ్‌కలెక్టర్ కార్యాలయం, బోధన్.
ఎం.సృజని	జూనియర్ అసిస్టెంట్, బాల్కొండ	ఆర్‌ఐ, కమ్మర్‌పల్లి.
జీ.స్వాతి	జూనియర్ అసిస్టెంట్, ఆర్మూర్	సీనియర్ అసిస్టెంట్, ఆర్మూర్.
ఎం.శశికాంత్	జూనియర్ అసిస్టెంట్ కలెక్టరేట్	ఆర్‌ఐ, రెంజల్.
కే.సాయిలు	జూనియర్ అసిస్టెంట్, డిచ్‌పల్లి	ఆర్‌ఐ, బోధన్.
ఎస్.వినోద	జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్	ఆర్‌ఐ, నందిపేట్.
ఆర్.అరుణ	జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్	ఆర్‌ఐ, జక్రాన్‌పల్లి.
డీ.జ్యోత్స్న	జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్	ఆర్‌ఐ, భీంగల్.
ఎల్.సంధ్య	జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్	ఆర్‌ఐ, ఎడపల్లి.
పీ.సంతోష్‌కుమార్	జూనియర్ అసిస్టెంట్, మెండోర	ఆర్‌ఐ, నిజామాబాద్ రూరల్.
డీ.ఉమారాణి	జూనియర్ అసిస్టెంట్, ఎస్సారెస్పీ	సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్.
ఎం.రమేష్‌బాబు	జూనియర్ అసిస్టెంట్, రెంజల్	ఆర్‌ఐ, నిజామాబాద్ సౌత్.
ఎం.రాజేందర్‌రెడ్డి	వీఆర్వో, దేగాం	సీనియర్ అసిస్టెంట్, ఆర్మూర్.
వీ.గంగాచరణ్	వీఆర్వో, సుబిర్యాల్	సీనియర్ అసిస్టెంట్, నిజామాబాద్ సౌత్.
గంగాధర్‌రావు	వీఆర్వో, కందకుర్తి	సీనియర్ అసిస్టెంట్, బోధన్.
డీ.రామారావు	వీఆర్వో, కొండూర్	సీనియర్ అసిస్టెంట్, ధర్పల్లి.
ఏ.మహేష్‌కుమార్	వీఆర్వో, మాక్లూర్	సీనియర్ అసిస్టెంట్, ఇందల్వాయి.
కే.కిరణ్‌కుమార్	వీఆర్వో. జగిర్యాల్	సీనియర్ అసిస్టెంట్, భీంగల్.
ఎం.భారతి	వీఆర్వో, అక్బర్‌నగర్	సీనియర్ అసిస్టెంట్, బోధన్.

నేడు కలెక్టర్లతో సీఎం సమావేశం

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలెక్టర్ల సమావేశం జరుగుతుంది. భూ రికార్డుల పరిశీలన, ప్రక్షాళన, రిజిస్ట్రేషన్లు, రైతువారీగా లెక్కల వివరాలపై ఈ సమావేశం జరుగుతుంది. రైతు సమన్వయ సమితుల నియామకాలపై సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రగతిభవన్‌లో పదకొండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశం సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి హైదరాబాద్‌కు వెళ్లారు. అలాగే హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ అధికారుల సమావేశం జరగనుంది. జిల్లాలోని వ్యవసాయాధికారులు ఈ సమావేశం కోసం తరలివెళ్లారు.

జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా డాక్టర్ ప్రభాకర్

నిజామాబాద్ అర్బన్: జిల్లా పశు వైద్య, సంవర్ధకశాఖ అధికారిగా డాక్టర్ ప్రభాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇంతవరకు జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారిగా పనిచేసిన ఎల్లన్నను మంచిర్యాలకు బదిలీ చేసింది. సిద్దిపేట నుంచి డాక్టర్ ప్రభాకర్‌ను జిల్లాకు బదిలీ చేసింది. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎల్లన్నను జూలై 29న అప్పటి కలెక్టర్ యోగితారాణా ప్రభుత్వానికి సరెండర్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశం కాగా, రాష్ట్రస్థాయి ఒత్తిళ్ల కారణంగా బదిలీని గత నెలరోజులుగా నిలిపివేశారు. తాజాగా ఎల్లన్న బదిలీ ఫైల్‌పై సీఎం సంతకం చేశారు. డాక్టర్ ప్రభాకర్ ఒకటో తేదీన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

నేడు విద్యుత్ లోక్ అదాలత్

సుభాష్‌నగర్: విద్యుత్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నగరంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ విద్యుత్ శాఖ ఎస్‌ఈ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు సంబంధించిన విద్యుత్ వినియోగాదారులు ఎలాంటి సమస్యలున్నా నగరంలోని పవర్‌హౌజ్‌లో అడిగి తెలుసుకోవచ్చన్నారు.

నిమజ్జన శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

• మ్యాప్‌ను పరిశీలించిన ఎంపీ కవిత

ఇందూరు: గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం నగరంలోని వినాయక నిమజ్జన శోభాయాత్ర వెళ్లే ప్రాంతాలను ఎంపీ కవిత జిల్లా అధికారులతో కలిసి పర్యటించారు. సార్వజనిక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిపే రథయాత్ర ప్రారంభ ప్రదేశం దుబ్బ ప్రాంతంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి సార్వజనిక్ గణేష్ మందిరం చేరుకోన్న ఎంపీ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ నగరంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించిన వినాయకులను వచ్చే నెల 5న నిమజ్జనానికి తరలించనున్నారన్నారు. దీనికి గాను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అధికారులు శోభాయాత్ర రూట్‌లో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. చిన్న వినాయక విగ్రహాలను వినాయక్ నగర్‌లోని గణపతుల భావిలో నిమజ్జనం చేయనున్నారన్నారు. భారీ వినాయక విగ్రహలను బాసరలోని గోదావరి నదిలో నిమజ్జనానికి తరలించనున్నారని చెప్పారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో అధికారులకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. సార్వజనిక్ గణపతి మందిరంలో ఎంపీ పూజలు చేసిన అనంతరం శోభాయాత్ర జరిగే ప్రాంతాలైన గంజ్ కమాన్, గాంధీచౌక్, నెహ్రూ పార్కు, బర్కత్‌పురా, గాజుల్‌పేట్, పెద్దబజార్, జండాగల్లి, గోల్ హన్మాన్ మందిర్ చౌరస్తా, మీదుగా పూలాంగ్ నుంచి గణపతుల నిమజ్జనం చేసే బావి వద్దకు చేరుకున్నారు.



రూట్ పరిశీలనలో పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ కవిత



అవ్వని కౌగిలించుకుంటున్న ఎంపీ

పరిశీలనలో భాగంగా పలు ప్రాంతాల్లో వాహనాలను నిలిపి కిందకు దిగి అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేయనున్న సౌకర్యాలను సంబంధిత విభాగం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కారక్ర మంలో పోలీస్ కమీషనర్ కార్తికేయ శర్మ, ఏసీపీ ఆనంద్ కుమార్, నగరపాలకసంస్థ కమిషన్ నాగేశ్వర్, ఎంఈ బాలముని, ఈఈలు, ఎఈలు, రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్‌లు పంచరెడ్డి సురేష్, పురుషోత్తం, గంగామణి, విశాలిని రెడ్డి, కడారి శ్రీవాణి, టీఆర్ఎస్ నాయకులు పంచరెడ్డి సూరి, రెహన్, అవంతి తదితరులు పాల్గొన్నారు.

అవ్వ ఆప్యాయతకు ఎంపీ కవిత ఫిదా

ఇందూరు: అవ్వ ఆప్యాయతకు ఎంపీ కల్వకుంట్ల కవిత ఫిదా అయ్యారు. బుధవారం మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఎంపీ కవిత సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి వెళ్ళారు. అక్కడ చాలామంది ఎంపీ కార్యక్రమానికి వచ్చిన్నప్పటికి అవ్వ ఎంపీని కలవడానికి అందరినీ తోసుకుంటూ ముందుకు వచ్చింది. దీనిని గమనించిన ఎంపీ కవిత వృద్దురాలు గంగామణిని కలిసి కరచాలనం చేసి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వృద్దురాలు గంగామణి మాట్లాడుతూ అందరికీ అన్ని చేశావు నువ్వు చల్లగా ఉండాలని రెండు నిమిషాల పాటు గట్టిగా కౌగిలించుకుని ఎంపీని ముసలమ్మ వదలలేదు. ఈ అరుదైన సంఘటనకు బావోద్వేగానికి గురైన ఎంపీ కవిత ఆమె చేయి పట్టుకుని తనతోపాటే నడిపించుకుంటూ గ్రామంలో పూర్తయిన ఎస్సీ కమ్యూనిటిహాల్‌కు తరలివెళ్ళారు.

రేపు ర్యాలీ ఫర్ రివర్ ర్యాలీ

ఇందూరు: నదులను రక్షించాలి.. అనే సదుద్దేశంతో చేపడుతున్న ర్యాలీ ఫర్ రివర్ కార్యక్రమంలో ప్రతీఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ కవిత కోరారు. బుధవారం నగరంలోని నిఖిల్‌సాయి హోటల్‌లో ర్యాలి ఫర్ రివర్ పోస్టర్‌లను ఎంపీ కవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, మేయర్ ఆకుల సుజాత, కార్పోరేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

‘మినీ ట్యాంకు బండ్ కాదది.. మనీ ట్యాంక్‌బండ్’

ఇందూరు: రఘునాథ చెరువును వాస్తవానికి తాగునీటి అవసరాలకోసం వినియోగించాల్సి ఉండగా పాలకులు మినీ ట్యాంకు బండ్ పేరా కమీషన్‌ల కోసం మనీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తున్నారని తెలంగాణ ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షుడు కరిపె రాజు అన్నారు. బుధవారం నగరంలోని ఖిల్లా ప్రాంతంలో గల రఘునాథ చెరువును ఉద్యమ సమితి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.6కోట్ల నిధులతో మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తున్నారని తెలిపారు. వర్షాలు భారీగా కురినప్పటికి చెరువులో నీరులేక బోసిపోతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవాన్ని గమనించి మినీ ట్యాంక్‌బండ్ పనులను నిలిపివేయాలని కోరారు. అవసరమైతే అర్సపల్లి చెరువు, గిరిరాజ్ కళాశాల వద్ద ఉన్న చెరువులను మిని ట్యాంక్ బండ్‌లుగా మార్చాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శివఠాకూర్, వరప్రసాద్, సురేశ్‌బాబు, కొత్తూరుశివ, సుభాష్, నాగరాజు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ అధికారులకు
గ్రేడ్-2 కమిషనర్‌లుగా పదోన్నతి

ఇందూరు: నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు గ్రేడ్-2 కమిషనర్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర పుర పాలక శాఖ కార్యదర్శి నవీన్ మిట్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధుల్లో ఉన్న సయ్యద్ అబిద్, ఇన్‌చార్జి మేనేజర్‌గా విధు లు నిర్వహిస్తున్న డి.రమేష్‌లకు గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్‌లుగా పదోన్నతి కల్పించారు.

పోలీసు బందోబస్తుకు రూ.లక్ష అందజేత

ఖిల్లా: ఫిదా చిత్ర విజయోత్సవ సభకు బందోబస్త్ నిర్వహించిన పోలీసు శాఖకు ప్రముఖ చిత్ర నిర్మాత దిల్‌రాజు లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు పోలీసు కమిషనర్ కార్తికేయకు అందించారు. ఫిదా చిత్రం తెలంగాణ యాసలో తీయడమే కాకుండా శతమానంభవతి చిత్రానికి జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను పౌర సన్మానం చేశారు.

‘గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి’

సుభాష్‌నగర్: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట గీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జ్యోతికిరణ్‌కు నాగభూషణం వినతిపత్రం అందజేశారు.

ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎంపీ కవిత



ప్రమాణ స్వీకారం చేస్తున్న కంఠేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు

నిజామాబాద్ కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అ భివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని అభివృద్ధి చేస్తుందని ఎంపీ కవిత అన్నారు. బుధవారం నీలకంఠేశ్వర ఆలయ పాలకమండలి పదవీ ప్ర మాణ స్వీకారోత్సవానికి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ కవిత ముందుగా నీలకంఠేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చైర్మన్ కోవూరి జగన్‌గుప్త, డైరెక్టర్‌లచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలను నిర్దిష్ట ప్రణాళికతో అభివృద్ధికి కృషిచేస్తుందని పేర్కొన్నారు. నగరంలో ప్రముఖ దేవాలయాలైన నీల కంఠేశ్వర్, ఖిల్లా రఘునాథ ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం వద్దకు పంపామన్నారు. ఈ కార్యక్ర మంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుపఎమ్మెల్సీ వీజిగౌడ్, ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్దన్, మేయర్ ఆకుల సుజాత మాట్లాడారు. ఆలయ డైరెక్టర్‌లుగా శివప్రసాద్, శంకర్, గంగామణి, సుజాత, ఈర్ల శేఖర్, రవీందర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

సీపీఎస్‌పై నిరసనకు మద్దతుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల ర్యాలీ

నిజామాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కేంద్రంలో సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నిర్వహించే నిరసన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీన జరిగే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి హాజరుకావాలన్నారు. ఈ కా ర్య క్రమంలో టీఎన్‌జీవో, గెజిటెడ్ ఉద్యోగ సంఘాల నాయకులు, టీచర్స్ జేఏసీ నాయకులు కమలాకర్‌రావు, కృపాల్ సింగ్, రమణరెడ్డి, పంపెర ప్రవీణ్, వినోద్‌కుమార్, కలెక్టరేట్, ఉద్యోగులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేపల విడుదలకు సర్వం సిద్ధం

నిజామాబాద్ రూరల్: మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం చెరువుల్లో చేపల పెంపకం కార్యక్రమం చేపడుతుంది. ఎప్పటిలాగే ఈ సారికూడా చెరువుల్లో చేపల విడుదలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మత్స్యశాఖ ఏడి మహిపాల్ తెలిపారు. ఈ సారి 3కోట్ల 45లక్షల చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయడానికి అధికారులు నిర్ణయించారు. జిల్లాలోని 667 చెరువుల్లో చేపలను విడుదల చేయనున్నారు. గత సంవత్సరం ఉమ్మడి జిల్లాలో దాదాపు 5వందల చెరువుల్లో మాత్రమే చాపల పిల్లలను విడుదల చేశారు. ఈసారి పెద్ద చెరువులతో పాటు గ్రామంలోని ఊర చెరువల్లోసైతం చేప పిల్లలను వదలనున్నారు. అయితే ఈ సారి కేవలం మత్స్యకారులు, మత్స్యసహకార సంఘాల సభ్యులకు మాత్రమే చేపలపై అధికారం ఇచ్చారు.

పెన్షన్ విద్రోహ దినం

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

జక్రాన్‌పల్లి: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం సామూహిక సెలవు వాల్‌పోస్టర్లను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. బుధవారం జక్రాన్‌పల్లిలో విద్యావనరుల కేంద్రంలో ఈ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు వి.సాయన్న, కార్యదర్శి రాజన్నలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిర్వహించే ధర్నా కార్యక్రమానికి సామూహిక సెలవు పెట్టి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు వై.ప్రసాద్, మోహన్, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

మోపాల్: మోపాల్ గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను మండల విద్యా శాఖ అధికారి రాజ్ గంగారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటున్న తీరును వారు అడిగి తెలుసు కున్నారు. ఎంఈవో వెంట ఆర్‌వీఎం ఏఈ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడపిల్లల అభ్యున్నతికి రూ.500 కోట్లు

• ఎంపీ కవిత

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ ఆడపిల్లల అభ్యున్నతి కోసం రూ.500 కోట్లు మంజూరు చేశారని ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం కమలా పూర్ గ్రామంలో కోటిన్నర రూపాయల వ్యయంతో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. డిచ్‌పల్లిలోని ఆయా గ్రామాల రైతాంగం కోసం సాగునీరు అందించేందుకు రూ.6కోట్లతో పైప్‌లైన్ ఏర్పాటు కోసం బర్ధిపూర్ లిఫ్టు ద్వారా నిధులు మంజూరు చేస్తానని ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ మంచిప్ప రిజర్వాయర్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చే సాగునీటి పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని, కమలాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూంలకు నిధులు ఇవ్వాలని ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వీజీగౌడ్ పీడీ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కూరపాటి అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కులాచారి దివ్య దినేష్, ఎంపీపీ దాసరి ఇందిర, నాయకులు శ్యామ్‌రావు, కృష్ణ, బ్రహ్మానందం, నాగార్జున, ఎంపీడీవో సురేందర్, ఎంఆర్‌వో శేఖర్, మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కమలాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీ కవిత

సొసైటీ గోదాంల నిర్మాణానికి వెయ్యి కోట్లు మంజూరు: ఎంపీ కవిత

మోపాల్: తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధిలో భాగంగా గోదాముల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఎంపీ కవిత అన్నారు. బుధవారం సిర్పూర్ గ్రామంలో రూ.1.25కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ను ఆమె ప్రారంభించారు. అలాగే రూ.5లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. మోపాల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎంపీ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ పట్వారి గంగాధర్, జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, ఒలంపిక్ జిల్లా అధ్యక్షుడు గడీల రాములు, ఎంపీపీ యాదగిరి, జడ్పీటీసీ సభ్యురాలు పుప్పాల శోభ, మార్కెట్ కమిటీ చైర్మన్ దివ్య దినేష్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి, మోపాల్ సొసైటీ అధ్యక్షుడు గంగాప్రసాద్, సర్పంచులు కళావతి, గణపతి, ఎంపీటీసీలు లక్ష్మీ, దండు నర్సయ్య పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి: ఎంపీ

డిచ్‌పల్లి: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కీలకపాత్ర వహించి అభివృద్ధి నిధులు సద్వినియోగం చేసుకునేవిధంగా ముందుకు సాగాలని ప్రతి ఎంపిటిసి సభ్యులకు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి తన నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ కవిత హామీఇచ్చారు. బుధవారం సాయంత్రం డిచ్‌పల్లి మండల సమావేశంలో ఎంపి పాల్గొని సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, పీడీ వెంకటేశ్వర్లు, ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ శేఖర్, మండల ఉపాధ్యక్షుడు ముత్తన్న, ఈవోపిఆర్‌డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామూహిక సెలవులు పెట్టిన వీఆర్‌వోలు

సిరికొండ: కాంట్రిబ్యూషనరీ సెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఒక రోజు యూనియన్ పిలుపు మేరకు వీఆర్‌వోలు అందరు సామూహిక సెలవులు పెట్టి నిరసన తెలిపారు. తాము ఒక రోజు సెలవు పెడుతున్నట్టు వీఆర్‌వోలు ఉప తహసీల్దార్ ఆనంద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం తమకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వీఆర్‌వోలు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నర్సయ్య, మాణిక్యం, రాజేశ్వర్, రాఘవేందర్‌రావు, హన్మాండ్లు, గంగాధర్ ఉన్నారు.

‘తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి’

జక్రాన్‌పల్లి: సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కేపీఆరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జక్రాన్‌పల్లిలో మండల బీజేపీ అధ్యక్షుడు ముత్యంరెడ్డితో కలిసి కేపీరెడ్డి సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అందుకోసం బీజేపీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. సెప్టెంబర్ 5న నిజామాబాద్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ వస్తున్నారన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు ముత్యంరెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శి రాజేందర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు రాజశేఖర్, బీసీసెల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు కొలిప్యాక సాయిరెడ్డి, సుమన్, రాజు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ మండపాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. బుధవారం అర్గుల్‌లో అల్లూరి గురడి రెడ్డి సంఘం సభ్యులు ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో సభ్యులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఏ గ్రామంలో చూసిన గణేష్ మండపాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను మండపాల వద్ద నిర్వహిస్తున్నారు.



అర్గుల్‌లో గణేష్ మండపంలో వినాయకుడికి పూజలు చేస్తున్న అల్లూరి గురడిరెడ్డి సంఘం సభ్యులు

‘దుకాణాల సముదాయ నిర్మాణంలో

ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం మంచిది కాదు’

సిరికొండ: దుకాణాల సముదాయం నిర్మాణంలో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం ఏమాత్రం ఉండకూడదని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణమూర్తి అన్నారు. సిరికొండ మండలం కొండపూర్ గ్రామంలో గల పంచాయతీ భూమిని డీపీవో కృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. గ్రామంలో సర్పంచ్ పొడేండ్ల రమేష్, ఎంపీటీపీ సభ్యులు రాంసింగ్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు బుచ్చన్న, మహేందర్, బీమానాయక్,ఎర్రన్న,రెడ్డి తదితరులతో డీపీవో సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భూమిలో ప్రయివేట్ వ్యక్తులు దుకాణాల సముదాయం నిర్మాణం చేయడం సరైంది కాదన్నారు. ఎవరికి ఎలాంటి హక్కు లేదని డీపీవో స్పష్టం చేశారు. చట్ట ప్రకారం గ్రామ పంచాయతీ పాలక వర్గం మాత్రమే దుకాణాల సముదాయాన్ని ని ర్మించడానికి అర్హులని ఆయన అన్నా రు. పంచాయతీకి ఎవరైన విరాళాల రూపేన ఇవ్వవచ్చని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ వారు తమ భూమి లో ప్రజా అవసరాల కోసం ఏమైన నిర్మించుకోవచ్చన్నారు. డీపీవో వెంట ఈవో పీఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాగర్‌గౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

‘వృత్తినే పరమావధిగా భావిస్తే సమాజంలో గుర్తింపు’

సిరికొండ : ఉద్యోగులు వృత్తినే పరమావదిగా బావించి పని చేస్తే ఖచ్చితంగా సమాజం గుర్తిస్తుందని సిరికొండ ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు అన్నారు. సిరికొండలో సత్యశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్‌ను గురువారం ఘనంగా సన్మాణించారు. తాము సిరికొండ మండలంలో చేసిన సేవలకు జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి ఉత్తమ సేవ అవార్డును అందించారని ఎంపీడీవో అన్నారు. మండలంలో ప్రభుత్వం చేపట్టిన హరితహారం, వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం చేయడంలో ప్రజలను చైతన్యం చేయాలని నేటి యువతరాన్ని కోరారు. విద్యార్థులు విద్యాతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించు కోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సన్మానం తమ వృత్తి ధర్మాన్ని, బాధ్యతగా పనిచేయడానికి మరింత తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సత్యాశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు నర్సయ్య, పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మణ్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు బాలయ్య, స్కౌట్స్ అండ్ గైడ్స్ నాయకులు సాల్మన్. ప్రైమరీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు చిన్న నర్సయ్య పాల్గొన్నారు.

సోయా పంటను పరిశీలించిన ఏడీఏ

మోపాల్: కంజర్ గ్రామంలో పూత, కాతకాయని సోయాపంటను ఏడీఏ వెంకటలక్ష్మి బుధవారం పరిశీలించారు. గత 75 రోజుల క్రితం వేసిన సోయా పంట పూత, కాత కాయకపోవడంతో గ్రామరైతులు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారుల ఆదేశాల మేరకు ఏడీఏ వెంకటలక్ష్మి సోయా పంటను పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని రైతులకు ఆమె హామీ ఇచ్చారు.

టీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి



అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

ధర్పల్లి: మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకుడు హన్మంత్ వెంకట్‌రెడ్డి (వ ్రజం) (30) అంత్యక్రియల్లో బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం వెంకట్‌రెడ్డికి గుండెపోటు రావడంతో ఆయనను జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే వెంకట్‌రెడ్డి తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో మృతదేహాన్ని రాత్రి స్వగ్రామమైన ధర్పల్లికి తరలించారు. బుధవారం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ భూపతిరెడ్డి వెంకట్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు. అందరితో కలిసిమెలిసిగా ఉండే వెంకట్ రెడ్డి మృతి చెందిన విషయాన్ని గ్రామస్థులు, బంధువులు జీర్ణించుకోలేకపోయారు. వెంకట్‌రెడ్డికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియల్లో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సుమనారెడ్డి, స్థానిక సర్పంచ్ కర్క గంగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లహన్మంత్‌రెడ్డి, ధర్పల్లి, నల్లవెల్లి సింగిల్‌విండో చైర్మన్‌లు కిశోర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఒన్నాజిపేట్, సీతాయిపేట్ సర్పంచులు బేల్దారి గోపి, సీహెచ్ భూమేష్, ఎంపీటీసీలు సుజావుద్దీన్, సరోజన లింగం, టీఆర్ఎస్ నాయకులు రాజ్‌పాల్, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చిన్నబాల్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు మిట్టపల్లి గంగారెడ్డి, ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, డైరెక్టర్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి కేంద్రాల ఏర్పాటు

ధర్పల్లి: మండలంలో అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కోసం కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ చీరలను పంపిణీ చేయనున్నారు. ఒక కార్డులో 18ఏళ్లు పైబడి ఎందరు మహిళలు ఉంటారో వారందరికీ చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 14వేల 204 చీరలు రానున్నాయి. చీరల పంపిణీకి మండల, గ్రామ స్థాయిలలో నోడల్ బృందాలను ఏర్పాటు చేయనున్నా రు. 18, 19 తేదీల్లో చీరల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

ముషీర్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సిరికొండ: ముషీర్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ కెతావత్ మంజుల బాల్‌సింగ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుకుమార్, ఉపాధ్యాయులు మోజీరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
బోధన్
17
నిజామాబాద్ । గురువారం 31 ఆగస్టు 2017
బోధన్ । ఎడపల్లి । రెంజల్ । నవీపేట । కోటగిరి । వర్ని । రుద్రూరు

హలో..హలో.. రుద్రూరు అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036918	ఏవో	8886613142	సీఐ	9490619670
ఎంపీడీవో	9989050851	పశువైద్యాధికారి	7396161012	ఎస్‌ఐ	8179333213
ఏపీవో	70955101129				
ఏపీఎం	8790990140	ఎంఈవో	9705984186	విద్యుత్ ఏఈ	9440811656

ఇంటర్వ్యూ

నూతన కళాశాలలో నాణ్యమైన విద్య అందేలా కృషి



శ్రీనివాస్, అధిపతి, వరి, చెరకు పరిశోధన కేంద్రం, రుద్రూరు

ఆంధ్రజ్యోతి: ఆహారశాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించారు? సరిపడా అధ్యాపకులున్నారా?

అధిపతి: ఆహారశాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాలను మంత్రి పోచారం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతానికి కొంతమంది అధ్యాపకులున్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో అధ్యాపకులను భర్తీ చేస్తాం.

ఆంధ్రజ్యోతి: భూసార పరీక్షలతో కలిగే లాభాలు ఏంటి?

అధిపతి: రైతులు ప్రతి మూడు నెలల కోసారి భూసార పరీక్షలు చేసుకుంటే, పరీక్షల ఆధారంగా తమ పొలాల్లో ఎలాంటి పంటలు సాగు చేసుకోవచ్చునేది తెలుసుకునే ఆస్కారముంది. దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చు.

ఆంధ్రజ్యోతి: వరి సాగుపై రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

అధిపతి: రుద్రూరు మండల పరిధి ఆయా గ్రామాల రైతులకు వరిసాగుపై సూచనలిచ్చేందుకు రైతు సదస్సులు నిర్వహిస్తున్నాం. వరిపంటకు తెగుళ్ల సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను రైతులకు వివరిస్తున్నాం. రైతులు సాగు చేసే పంటలపై ఏమైనా సందేహాలుంటే నేరుగా సంప్రదిస్తే శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు అందజేస్తారు.

- రుద్రూరు

లెన్స్ స్టోరీ

ఇలాగైతే రోగాలు రావా సారూ..



30వ వార్డులో పేరుకుపోయిన చెత్త

బోధన్ మున్సిపాలిటీ పరిధి 30వ వార్డులో చెత్త, చెదారం ఎక్కడికక్కడే పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేరుకుపోయిన చెత్త కారణంగా దుర్వాసన వెదజల్లుతోంది. మున్సిపల్ అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో చెత్త, చెదారం పేరుకుపోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే రోగాలు రావా అని ప్రశ్నిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి చెత్త, చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

- బోధన్ టౌన్

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో ఇక పక్కాగా రిజిస్ట్రేషన్

● మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

వర్ని: రైతు సమన్వయ కమిటీలను గ్రామ, మండల, జిల్లాస్థాయిల్లో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. స్థానికంగా బుధవారం ఏర్పాటుచేసిన బాన్సువాడ నియోజకవర్గ స్థాయి టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రికార్డుల ప్రక్షాళనతో పట్టాభూములు, ప్రభుత్వ భూములు సామాజిక అవసరాలకు వినియోగిస్తున్న భూములతోపాటు మిగులు భూముల లెక్క లన్నీ తేలనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. భూముల అమ్మకం, కొను గోళ్లలో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కోకుండా, రూపాయి లంచం లేకుండా ఒక్క రోజులోనే పట్టామార్పిడి అమలు జరిగేలా తహసీల్దారే రిజిష్టర్‌గా మండల కేంద్రంలోనే రిజిష్టర్ కార్యాలయం ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతమున్న 141 రిజిష్టర్ కార్యాలయాలను 584కు పెంచబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 2600మంది ఏఈవో పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ప్రతి మండల కేంద్రాల్లో 15లక్షల రూపాయల వ్యయంతో రైతు సమావేశ మందిరాలను నిర్మిస్తామని, రైతులందరినీ సంఘటిత శక్తిగా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. తహసీల్ చెల్లించే విధానం పోయి, రైతులకు ఎకరాకు నాలుగువేల రూపాయలు చెల్లించే విధానాన్ని ప్రభుత్వం ఎంచుకోవడం హర్షించదగిన విషయమని మంత్రి పోచారం కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయరంగాన్ని యాంత్రీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, కూలీల బెడదను నివారించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా చర్యలు చేపట్టబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజ కవర్గస్థాయి టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుత్త భాస్కర్‌రెడ్డి, మండల పార్టీల అధ్య క్షులు మేక వీర్రాజు, పత్తి లక్ష్మణ్, నాయకులు జాస్తి శివనాగేశ్వర్‌రావు, ఇందూరి సాయిలు, బర్దీపురం హన్మంత్‌రెడ్డి, మేక సత్యనారాయణ, గోపాల్, సాయిబాబా, ఎంపీటీసీ సాయాగౌడ్, గిరి, పట్టెపు రాములు, అంజిరెడ్డి, ఎంజీఆర్, భీమశంకర్, సతీష్, మీనా, సులోచన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో నేత్రదాన పక్షోత్సవాలు

కోటగిరి: స్థానిక కస్తూర్బా పాఠశాలలో బుధవారం 32వ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ బోధన్, కోటగిరి లయన్స్ కంటి ఆసుపత్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్రదానం అవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాయికీర్తి ప్రథమ, సుజాత ద్వితీయ, సంధ్యారాణి తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఎంఈవో నరేష్‌కుమార్, కంటి వైద్యనిపుణులు లక్ష్మీనర్సయ్య, వైద్యాధికారి సమత, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జానకిరావు, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

మందర్నాలో కబడ్డీ పోటీలు

బోధన్ రూరల్: మండలంలోని మందర్నా గ్రామంలోని జైకిసాన్ మున్నూరుకాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలను సర్పంచ్ జయశ్రీ రవి ప్రారంభించారు. ఈ పోటీల్లో మందర్నా, హున్సా, సాలూర, కల్దుర్కి, ఊట్‌పల్లి, సంగ్రోలి, ఖాజాపూర్, సుంకిని గ్రామాల యువకులు పాల్గొన్నారు. కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా ఐదువేల రూపాయలు, రెండో బహుమతిగా రెండువేల రూపాయలు అందజేస్తున్నట్లు మండలి నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం'

బోధన్: రాష్ట్రంలో రైతుల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. పట్టణ శివారులోని అప్పా ఫంక్షన్‌హాలులో బుధవారం రైతుసమన్వయ సమితి అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని, నిరంతరం రైతుల సంక్షేమం కోసమే కృషిచేస్తున్నారన్నారు. రైతులు తమ పంటలను నష్టం రాకుండా గిట్టుబాటు ధర వచ్చేలా అమ్ముకోవచ్చన్నారు. రైతుల సంక్షేమం కోసం పెట్టుబడిగా ఎకరానికి నాలుగు వేల రూపాయలు, రెండు పంటలకు కలిపి ఎనిమిది వేల రూపాయలు రైతు ఖాతాలో సీఎం స్వయంగా జమచేయనున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఈ నెల 27న జీవో ఎంఎస్‌నెంబర్ 39ను తీసుకువచ్చారన్నారు. దీంతో రైతులకు అనేక లాభాలు చేకూరుతాయన్నారు. గ్రామాల్లో 15మంది చొప్పున ఒక రైతు కమిటీ వేయాలన్నారు. కమిటీలో 33 శాతం మహిళలు కూడా ఉండాలన్నారు. గ్రామాల్లో 15మందికి ఒక సమన్వయకర్త వ్యవహరించడం జరుగుతుందన్నారు. మండలంలో 24మందితో రైతు కమిటీ ఉంటుందన్నారు. జిల్లాలో 44మంది రైతులతో కమిటీని ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో ఉన్న రైతుకమిటీలోని ఇద్దరు సభ్యులు రాష్ట్రస్థాయిలో ఉంటారన్నారు. రాష్ట్రంలో లక్షా 62వేల మంది రైతులు ఈ సమన్వయ సమితి కమిటీలో ఉంటారన్నారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ సంయుక్తంగా కలిసి రైతుల సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. ఇతర రాష్ట్రాలు సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ రంగానికి 24గంటల కరెంటు ఇస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, టీఆర్ఎస్ నాయకులు అబీద్‌సోఫీ, బుద్దె రాజేశ్వర్, వెంకటేశ్వర్‌రావుదేశాయ్, సాలూర షకీల్, శ్యాం రావు, గోపాల్‌రెడ్డి, ముత్తన్న, శరత్‌రెడ్డి, పాలేవార్ సాయినాథ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, కరీం, రుద్ర సత్యనారాయణ, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

త్రివేణి సంగమం వద్ద ఘాట్లను పరిశీలించిన సబ్‌కలెక్టర్



గోదావరిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

రెంజల్: మండలంలోని కందకుర్తి గ్రామంలో త్రివేణి సంగమం వద్ద పుష్కరఘాట్‌ను బోధన్‌సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. గురువారం నాటికి ఏడురోజుల్లో భాగంగా పలు గ్రామాల గణేషులు కందకుర్తి గోదావరిలో నిమజ్జనం కోసం రానుండటంతో ఎలాంటి ఏర్పాట్లు చేశారనే విషయాన్ని తెలుసుకున్నారు. సెప్టెంబరు ఐదో తేదీన గణేష్‌ల నిమజ్జనం భారీ ఎత్తున ఉండటంతో ఎలాంటి ఏర్పాట్లుచేస్తున్నారని, ట్రాఫిక్‌ను ఎలా నియంత్రిస్తారని, ఎన్ని గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తాయన్న విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. గజ ఈతగాళ్లు, వైద్యసిబ్బంది, ట్రాన్స్‌కో తదితర సౌకర్యాలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఆమెవెంట తహసీల్దార్ వినయ్‌సాగర్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎస్‌ఐ ప్రభాకర్, వీఆర్వో గంగాధర్, ట్రాన్స్‌కో ఏఈ బాల్‌చందర్, సర్పంచ్ యాదవరావు తదితరులున్నారు.

ఎస్టీ అభ్యర్థులనుంచి దరఖాస్తుల ఆహ్వానం

బోధన్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన ఎస్టీ అభ్యర్థులు రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో మల్లారెడ్డి తెలిపారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 13 యూనిట్లు కేటాయించారన్నారు. లక్ష నుంచి రెండులక్షల వరకు యూనిట్ల విలువ ఉంటుందన్నారు. అర్హులైన ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

కార్మికుల కుటుంబాలతో బతుకమ్మ ఆడి రోడ్డుపాల్జేశారు

● మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ



విలేకరులతో మాట్లాడుతున్న యెండల

బోధన్: నాడు నిజాంషుగర్స్ కార్మికుల కుటుంబాలతో ఎంపీ కవిత బతుకమ్మ ఆటలు ఆడి, నేడు ఆ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడినా పట్టించుకోవడం లేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మండిపడ్డారు. స్థానికంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, ఫ్యాక్టరీని వందరోజుల్లో స్వాధీనం చేసుకుంటామని శాశ్వతంగా మూతపెట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేసుకుంటామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులకు ఇరవై నెలలుగా వేతనాల్లేక కుటుంబపోషణ భారంగా మారిందని, దిక్కుతోచని స్థితిలో కార్మికులున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ వేతనాలు తీసుకోకుండా పని చేయగలరా? అని ప్రశ్నించారు. కార్మికుల బతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తామని చెప్పిన కేసీఆర్ బంగారు కుటుంబంగా మార్చేశారన్నారు. ఫ్యాక్టరీని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషనర్, కేన్ కమిషనర్‌ను కలవడం జరిగిందని, దీనిపై పరిశ్రమల శాఖ కేటీఆర్, సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనోహరాబాద్, కొత్తపల్లి రైల్వేలైన్‌పై ఉన్న ఆసక్తి నిజామాబాద్ జిల్లాపై సీఎం కేసీఆర్‌కు లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కౌన్సిలర్లు రామరాజు, ధర్మపురి, నాయకులు సుభాష్, ఉమాశంకర్, న్యావనంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట ఆర్‌ఐగా నజీరొద్దీన్ బాధ్యతల స్వీకరణ

నవీపేట: నవీపేట మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్‌గా నజీరొద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆర్‌ఐగా పనిచేసిన రవీందర్‌రెడ్డి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కాగా, కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నజీరొద్దీన్ నవీపేట ఆర్‌ఐగా నియమితులయ్యారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఎడపల్లి: స్థానికంగా బుధవారం సీఐటీయూ మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నిజామాబాద్‌లో వచ్చే నెల 3న జరుగనున్న ఎనిమిదో మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. సీఐటీయూ నాయకులు పెద్దులు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్ఎంకు 23 ఫిర్యాదులు

సుభాష్‌నగర్: ఆర్టీసీ అందిస్తున్న సేవల్లో ఏర్పడిన సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి వినూత్నంగా ప్రవేశపెట్టిన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి మంచి వినతులు వెలువెత్తాయి. బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి 23 ఫిర్యాదులు అందాయి. ఇందులో ముఖ్యంగా నందిపేట్ నుంచి నిజామాబాద్‌కు సరైన సమయంలో బస్సులు నడపడం లేదని, 4.30గంటల నుంచి నిజామాబాద్ నుంచి నందిపేట్‌కు బస్సులు ఉండటం లేదని నందిపేట్‌కు చెందిన సలీం, ఖాదిర్‌లు ఫిర్యాదు చేశారు. బోధన్ బస్టాండ్‌లో సీసీ రోడ్డు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని బోధన్‌కు చెందిన శివ ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదులను సంబంధిత డిపోలకు సమస్యలను పరిష్కరిస్తామని ఆర్ఎం ఖుర్షోషాఖాన్ తెలిపారు.

సమస్యలకు నిలయం.. చంద్రశేఖర్ కాలనీ

◆ 50వ డివిజన్ నిండా సమస్యలే ◆ అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు





కాలనీలో అస్తవ్యస్తంగా మారిన రహదారులు

జర దేఖో..



ఇళ్ల మధ్య ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ, న్యూ ఎన్జీవో కాలనీ, ఇందిరా ప్రియదర్శిని కాలనీలు సమస్యలతో సతమతమవుతున్నాయి. నగర కార్పొరేషన్ పరిధిలో గల 50వ డివిజన్‌లో ఎటుచూసినా సమస్యలే కనిపిస్తున్నాయి. డివిజన్ పరిధిలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. పలు కాలనీలలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. డివిజన్ పరిధిలో కొన్ని మట్టి రోడ్లు ఉండ టంతో అవి వర్షాలకు బురదమయంగా మారి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల సమస్యతో పాటు డివిజన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది. డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్య అధ్వానంగా ఉంది. చెత్తను నిత్యం తొలగించకపోవడంతో అది పేరుకుపోయి దుర్వాసన వస్తుంది.

అధ్వానంగా రోడ్లు

డివిజన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీ చౌరస్తా, న్యూ ఎన్జీవో కాలనీ, ఇందిర ప్రియదర్శిని కాలనీలలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. చంద్రశేఖర్ కాలనీ నుంచి బైపాస్‌వైపు వెళ్లే రోడ్డు తారు రోడ్డు ఉండగా దానికి ఇరువైపులా మట్టిరోడ్లు చిన్నపాటి వర్షానికే జలమయమై ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. న్యూ ఎన్జీవో కాలనీ నుంచి ఇందిరా ప్రియదర్శిని కాలనీవైపు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలమయంగా ఉంది. కంకర తేలిన రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలకు బురదమయంగా మారిన రోడ్లపై వెళ్లాలంటే డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అభివృద్ధికి దూరంగా..

డివిజన్ పరిధిలో చాలా వరకు కాలనీలలో అసలు కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ సైతం డివిజన్ పరిధిలో అస్తవ్యస్తంగా ఉంది. అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు డివిజన్‌ను అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

రూ.50లక్షల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు



చాంగుబాయి,
కార్పొరేటర్, 50వ డివిజన్

ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఏమైనా పంపించారా?

కార్పొరేటర్: డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కొరకు 50లక్షలతో ప్రతిపాదనలు పంపాం. చంద్రశేఖర్ కాలనిలోని పోచమ్మగుడి వద్ద స్త్రీశక్తి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్ కృషితో అభివృద్ధి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: డివిజన్ పరిధిలో ఏఏ సమస్యలు మీ దృష్టికి వచ్చాయి ?

కార్పొరేటర్: డివిజన్ పరిధిలో ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల పాడైన రోడ్లతో సమస్యలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: డివిజన్ పరిధిలో 3ఏళ్ళలో జరిగిన అభివృద్ధి ?

కార్పొరేటర్: డివిజన్ పరిధిలో 15లక్షలతో కమ్యూనిటిహాల్, 70లక్షలతో డ్రైనేజీలు, 11మిని వాటర్ ట్యాంకులు, బంజార భవన్ నిర్మించాం.

- నిజామాబాద్ అర్బన్

ఓపెన్ ప్రవేశాలకు చివరి తేదీ సెప్టెంబర్ 4

నిజామాబాద్ అర్బన్: ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 4 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని న్యూ కాకతీయ ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ బసంతి ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఎస్సెస్సీ, ఇంటర్ లాగే ఈ కోర్సు పోటీ పరీక్షలకు, ఉద్యోగాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రవేశానికి అడ్మిషన్ ఫీజు రూ.1300లతో పాటు ఇతరాత్ర సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలతో నగరంలోని పద్మనగర్‌లోని ఓపెన్ స్కూల్ కార్యాలయంలో లేదా 73965 38600 నెంబర్లను సంప్రదించాలన్నారు.

'పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయండి'

సెప్టెంబర్ 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యాయ పోరాట సమితి నాయకులు వేనిగళ్ల సురేశ్, సత్యానంద్, వియజరామరాజు, రాజన్న, శంతన్‌లు ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులంతా సామూహిక సెలవుపెట్టి నిరసనలో పాల్గొనాలని వారు కోరారు.

దీక్షా స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా గణపతి శోభాయాత్ర



శోభాయాత్రలో గణపతి



శోభాయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణపతి దీక్షాస్వాములు బుధవారం గణపతి శోభాయాత్రను నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గణపతిని ఉంచి గోల్‌హనుమాన్ దగ్గర నుంచి శోభాయాత్రను భక్తులు ప్రారంభించారు. శోభాయాత్ర దారిపొడవున భక్తులు గణపతికి ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అరుణ్‌కుమార్‌శర్మ, ట్రస్టీ ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, ఆగమయ్య గురుస్వామి, రామస్వామి, పెద్ద సంఖ్యలో గణపతిదీక్ష స్వాములు పాల్గొన్నారు.

ఇందిరా గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

నిజామాబాద్ కల్చరల్: ముబారక్‌నగర్ ఇందిరా గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు ఉప సర్పంచ్ రమేశ్ చక్రాల రమేశ్, మల్లెష్, అశోక్, దామ వెంకటేశ్, బాణాల శ్రీకాంత్, ప్రశాంత్, ఆనంద్, చింటు, రాజు, కల్యాణ్, చిన్న మల్లేష్, గంగాప్రసాద్, దత్తు, సుమన్ పాల్గొన్నారు.

చంద్రనగర్‌లో..

ఇందూరు: చంద్రనగర్‌లోని దేవీ గణేష్‌మండలి వద్ద బుధవారం చంద్రయూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన 18వ డివిజన్ కార్పొరేటర్ గంగామణి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గాయత్రీనగర్‌లో..

గాయత్రీనగర్ బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుడికి బాలలు పూజలు చేసి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధనుష్, మున్నా, రాకేశ్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



ముబారక్ నగర్‌లోని ఇందిరా గణేష్ మండలి గణనాథుడు..

గాయత్రీనగర్‌లో బాలలు..



'కట్టడాల నిర్మాణంలో నాణ్యతే కీలకం'



ఇంజనీర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్: వ్యవస్థ నిర్మాణంలో భవన నిర్మాణం ముఖ్యమైనదని ఏ నిర్మాణానికైన నాణ్యత ముఖ్యమని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెచ్‌వోడి ప్రకాశ్‌రావ్ అన్నారు. బుధవారం నగరంలోని వంశీ హోటల్‌లో ఏసీసీ సిమెంట్ ఆధ్వర్యంలో ఎక్స్‌పర్ట్ ఆఫ్ ది డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణంతో పాటు ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణానికి నాణ్యత ముఖ్యమని ఏసీసీ సిమెంట్ ఎన్నో దశాబ్దాలుగా నాణ్యతను కొనసాగిస్తుందన్నారు. పలువురు సీనియర్ ఇంజనీర్లకు సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీసీ ఇరు రాష్ట్రాల ఇన్‌చార్జి ఏడు కొండలు, ఇతర ఇంజనీర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్సీ రాజేశ్వర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్

ఖిల్లా: తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని వారికి కేసీఆర్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ రాజేశ్వర్ అన్నారు. బుధవారం బార్ అసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి కేసిఆర్ ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందన్నారు. ఇప్పటికే కేసీఆర్ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు డు రాజేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, విఘ్నేశ్, వెంకటేశ్, రవీకాంత్ శర్మ ఉన్నారు.